


# భారత శక్తి

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Warangal, Kurnool, Vijayawada, Kadapa, Hyderabad, Guntur, Khammam

సంపుటి: 13 సంచిక:13 | వరంగల్, ఆదివారం, 1 జూన్ 2025 | పేజీలు: 8 | వెల: 1.00




## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా: బండి సంజయ్

హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. "భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు



ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయి.

వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుంది " అని బండి సంజయ్ అన్నారు.



## మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు: హరీశ్‌రావు

హైదరాబాద్: పీసీసీ అధ్యక్ష హోదాలో ఉంటూ మహేశ్‌కుమార్‌గౌడ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌తో భారాస నేతలు రహస్యంగా సమావేశమయ్యారంటూ మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు.

"బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు. మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు. పెళ్లిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప వ్యక్తిగతంగా కలవలేదు. మీరు విలువలు విస్మరించి రేవంత్‌రెడ్డి (%=వజుఖత్‌ష్ట్ర =వ౧౧౨%) బాటలోనే నడుస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీల అమలుపై దృష్టిపెట్టాలి" అని హరీశ్‌రావు తెలిపారు.

## ములుగులో లొంగిపోయిన 8 మంది మావోయిస్టులు

ములుగు: నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది దళ సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యుడు ఒకరు, ఏరియా కమిటీ సభ్యులు ఇద్దరు, పార్టీ సభ్యులు ముగ్గురు, మిలీషియా సభ్యులు ఇద్దరు ఉన్నారు. వీరంతా ములుగు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జనజీవన స్రవంతిలో కలిశారు. (



## తెలంగాణలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో అత్యాధునిక గోశాలల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గోశాలల ఏర్పాటు కోసం కమిటీని నియమించాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించిన డిజైన్లను నాలుగైదు రోజుల్లో ఖరారు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధశాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

గోశాలల ఏర్పాటుపై కమిటీ అధ్యయనం చేసి.. గడువులోగా పూర్తి స్థాయి ప్రణాళిక రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. తొలి విడతలో పశు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, దేవాలయాల భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇరుకుగా గోవులను బంధించినట్లుగా ఉండకూడదని, స్వేచ్ఛగా తిరిగేలా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించాలని సీఎం స్పష్టం చేశారు. కనీసం 50 ఎకరాల్లో నిర్మించేందుకు వీలుగా స్థలాలను గుర్తించాలన్నారు. గోశాలల నిర్వహణలో ధార్మిక సంస్థలను భాగస్వామ్యం చేసే అంశం పరిశీలించాలని సూచించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై మేం రాజకీయం చేయడం లేదు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. "రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలి" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.



## వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: భట్టి విక్రమార్క

పాల్వంచ: ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు.



"వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే" అని భట్టి విక్రమార్క వివరించారు.

## కేసీఆర్‌కు ఒక కన్ను భారాస .. రెండో కన్ను జాగృతి సంస్థ: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయింది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తాం. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలి.

జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలి" అని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పులే, సావిత్రిబాయి పులే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

## 21 రోజుల్లో 11 సార్లు ట్రంప్ నోట అదే మాట.. మోదీ స్పందనేదీ?: జైరాం రమేశ్


భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలను తానే తగ్గించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటున్న సంగతి తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీని కొన్ని రోజులుగా ప్రశ్నిస్తోంది. ద్వైపాక్షిక ఒప్పందం ద్వారా మాత్రమే కాల్పుల విరమణ జరిగిందని ప్రధాని ఎందుకు చెప్పలేకపోతున్నారని మరోసారి అడిగింది

%"21 రోజుల్లో ఇది 11వ సారి. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించానంటూ ట్రంప్ పదేపదే ఒకే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య ఘర్షణలు తగ్గించడానికి తాము జోక్యం చేసుకున్నామని, వాణిజ్యాన్ని ఒక సాధనంగా వాడామని చెప్తున్నారు. చివరికి కోర్టులోనూ అదే వాదన. కానీ ట్రంప్ ప్రకటనలపై స్నేహితుడు నరేంద్రమోదీ పూర్తిగా మౌనం వహిస్తున్నారు. ఆయన ఎందుకు మాట్లాడటం లేదు..?" అని ఎక్స్ వేదికగా హస్తం సీనియర్ నేత జైరాం రమేశ్ పోస్టు పెట్టారు.

"భారత్- పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు మా యంత్రాంగం మధ్యవర్తిత్వం వహించింది.

## దేశంలో 2 వేలు దాటిన కొవిడ్ కేసులు

దిల్లీ: దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు( 19) కలకలం రేపుతున్నాయి. దేశంలో మొత్తం 2,710 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. కేరళలో అత్యధిక కేసులు వస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, దిల్లీ తరువాత స్థానంలో ఉన్నాయి. నాలుగు రోజుల్లోనే కేసులు వేగంగా పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో మే 26న మొత్తం 1,010 కేసులు నమోదవగా.. మే 30 నాటికి మొత్తం 2,710కు పెరిగినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది.



కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 2,710గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,147 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 424, దిల్లీలో 294, గుజరాత్‌లో 223, తమిళనాడులో 148, కర్ణాటకలో 148, పశ్చిమబెంగాల్‌లో 116, రాజస్థాన్‌లో 51 కేసులు, ఉత్తరప్రదేశ్‌లో 42, పుదుచ్చేరిలో 25, హరియాణాలో 20, ఆంధ్రప్రదేశ్‌లో 16, మధ్యప్రదేశ్‌లో 10, గోవాలో 7, ఒడిశా, పంజాబ్, జమ్మూకశ్మీర్‌లలో ఒక్కో రాష్ట్రంలో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో ఒక్కో రాష్ట్రంలో మూడు కేసులు నమోదవగా.. మిజోరం, అస్సాంలలో చెరో ఇద్దరు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది.

భారత శక్తి
VOICE OF INDIAN

# ట్రంప్ అక్కసు ఎందుకో...

2025 జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత, అక్రమ వలసల నియంత్రణపై కఠిన విధానాలు అమలు చేయడం గమనార్హం. ఈ విధానాల ఫలితంగా, దాదాపు 1,100 మంది భారతీయ పౌరులు బహిష్కరణకు గురయ్యారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సంఖ్యలో 62% మంది వాణిజ్య విమానాల ద్వారా స్వదేశానికి తిరిగి వచ్చారు. ఈ బహిష్కరణలు అమెరికా?భారత్ మధ్య సన్నిహిత సహకారం ఫలితంగా జరిగాయని, అక్రమ మార్గాల ద్వారా అమెరికాలో ప్రవేశించిన వారి జాతీయతను ధ్రువీకరించిన తర్వాతే తిరిగి రప్పించడం జరుగుతుందని ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల బహిష్కరణ ప్రక్రియ క్రమబద్ధంగా, చట్టపరిధిలో జరుగుతోంది. జైశ్వాల్ వివరించిన విధంగా, బహిష్కరణకు గురైన వ్యక్తుల గుర్తింపు, జాతీయత ధ్రువీకరణ, స్వదేశానికి తిరిగి రావడానికి అవసరమైన ఏర్పాట్లు భారత ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోంది. ఈ ప్రక్రియలో అమెరికా అధికారులతో భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు నిరంతర సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ సహకారం ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన అంశంగా ఉంది, ఇది అక్రమ వలసలను నిరోధించడంలో రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతను సూచిస్తుంది. అమెరికాలో భారతీయ విద్యార్థులు, ఎక్స్‌ఛేంజ్ విజిటర్ వీసా దరఖాస్తుదారులపై ఇటీవల వచ్చిన మార్గదర్శకాలను కూడా భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ట్రంప్ పరిపాలనలో వీసా నిబంధనలు కఠినతరం కావడంతో, విద్యార్థులు, ఇతర చట్టబద్ధ వీసా హోల్డర్లు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. రాయబార కార్యాలయాల ద్వారా విద్యార్థులకు సలహాలు, సమాచారం, మరియు అవసరమైన సహాయం అందించబడుతోంది. ఈ చర్యలు విద్యార్థుల హక్కులను కాపాడడంతో పాటు, వారు చట్టపరమైన విధానాలను అనుసరించేలా ప్రోత్సహిస్తున్నాయి. అమెరికాతోపాటు, ఇరాన్‌లో తప్పిపోయిన ముగ్గురు భారతీయుల కోసం భారత ప్రభుత్వం ఆ దేశ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ వ్యక్తుల కుటుంబ సభ్యులకు అన్ని రకాల సహాయం అందించడం ద్వారా మంత్రిత్వ శాఖ వారి పట్ల సానుభూతి, బాధ్యతాయుతమైన వైఖరిని ప్రదర్శిస్తోంది. ఈ సంఘటన విదేశాలలో భారతీయ పౌరుల భద్రత మరియు సంక్షేమంపై భారత ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో సూచిస్తుంది. ట్రంప్ పరిపాలనలో అమెరికా కఠిన వలస విధానాలు భారతీయ పౌరులపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయి. అక్రమ వలసల నియంత్రణ అనివార్యమైనప్పటికీ, ఈ ప్రక్రియలో మానవీయ దృక్పథం కూడా కీలకం. భారత ప్రభుత్వం ఈ సమస్యను సమతుల్యంగా నిర్వహిస్తూ, అమెరికాతో సహకారం కొనసాగిస్తూ, తిరిగి వచ్చిన పౌరుల పునరావాసం కోసం కూడా చర్యలు తీసుకోవాలి. అలాగే, విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థులు, ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా వారి భద్రతను మెరుగుపరచవచ్చు. అమెరికా నుంచి భారతీయుల బహిష్కరణ, ఇరాన్‌లో తప్పిపోయిన పౌరుల గురించి భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చేపడుతున్న చర్యలు దేశం యొక్క బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రతిబింబిస్తాయి. అక్రమ వలసల నియంత్రణ, విద్యార్థుల సంక్షేమం, విదేశాలలో భారతీయుల భద్రత కోసం భారత్?అమెరికా మధ్య సహకారం కొనసాగుతుండటం ఒక సానుకూల అడుగు. అయితే, ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో మరింత సమగ్రమైన విధానాలు, మానవీయ దృక్పథం అవసరం. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి. భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి. ఇది నాన్?ఇమిగ్రెంట్ వీసా, అమెరికాలో ఫుల్?టైమ్ విద్య కోసం విదేశీ విద్యార్థులకు అనుమతినిస్తుంది. అమెరికా విద్యాసంస్థలు ఏటా రెండు సెమిస్టర్‌లలో (ఆగస్టు?డిసెంబర్, జనవరి?మే) ప్రవేశాలు కల్పిస్తాయి. భారతీయ విద్యార్థులు ఎక్కువగా ఆగస్టు సెమిస్టర్‌లో వెళ్తారు.

# రాజకీయాల్లో ఏక్ నిరంజన్...

విజయవాడ, మే 31, (న్యూస్ పల్స్)

బీఆర్ఎస్ లో కల్వకుంట్ల కవిత కాక మామూలుగా లేదు. నిజమే రక్త సంబంధం.. ఆప్యాయతలు.. రాఖీ పండగలు.. ఇవన్నీ ట్రాష్. రాజకీయాలలో పదవులు, అధికారం, ఆధిపత్యమే ముఖ్యం. తెలుగు రాష్ట్రాల్లో ఇది మరోసారి రుజువయింది. అధికారంలో ఉన్ననాళ్లు కలసి మెలిసి ఉన్నట్లు లేనిపోని ప్రేమలు పంచుకున్న వారే అధికారం కోల్పోయిన తర్వాత పగ పెంచుకుంటున్నారు. మరి తేడా ఆస్తుల వల్ల వచ్చిందా? లేదా పార్టీలో తమకు కూడా పార్ట్ నర్ షిప్ ఇవ్వాలని కోరుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందన్నది తెలియదు కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇది సర్వసాధారణమయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లు విడిపోయిన తర్వాత జరుగుతున్న ఈ పరిణామాలు రెండు పెద్ద కుటుంబాలను నడిరోడ్డు మీదకు నెట్టేశాయి. అక్కడా .. ఇక్కాడా సేమ్ పాలిటిక్స్.. కాకుంటే క్యారెక్టర్ యాక్టర్లు వేరు. పొలిటికల్ సీన్ మాత్రం సేమ్ టు సేమ్. ఒకరు కొన్ని దశాబ్దాల పాటు పోరాడి.. చివరకు పార్టీని అధికారంలోకి తెచ్చిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం. అదే సమయంలో తెలంగాణ కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించి తెచ్చిన కేసీఆర్ కుటుంబం. ఇద్దరు నేతలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. వారి పోరాటం అందరికీ స్ఫూర్తి. ఎందుకంటే అసమాన్యమైన ఘనతను సాధించి చరిత్ర సృష్టించారు. అయితే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా రాజకీయంగా ఇబ్బందుల పడుతున్న వేళ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పదేళ్ల పాటు కాంగ్రెస్ ను అధికారంలోకి తేగలిగారు. ఇక రాదు రాదు అనుకుంటున్న తెలంగాణ ను తెచ్చిన కేసీఆర్ కూడా బీఆర్ఎస్ ను దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉంచారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోయినా అన్నా చెల్లెళ్లయిన జగన్, షర్మిల మధ్య విభేదాలు తలెత్తలేదు. జగన్ జైలుకు వెళ్లినప్పుడు షర్మిల పార్టీ వ్యవహారాలను చూసుకోవడమే కాకుండా పాదయాత్ర కూడా చేశారు. 2019 ఎన్నికలలో అధికారం వచ్చిన తర్వాత మొదలయిన అన్నా చెల్లెళ్ల మధ్య విభేదాలు2024 లో ఓటమి తర్వాత విడిపోయే పరిస్థితికి తలెత్తాయి. జగన్, వైఎస్ షర్మిల మధ్య రాజకీయ వైరుధ్యమే కాదు. ఆస్తి తగాదాలు కూడా తోడవ్వడంతో ఇద్దరూ ఉప్పు నిప్పులా తయారయ్యారు. ఇద్దరి దారులు వేరు అయ్యాయి. తండ్రి వైఎస్ మరణం తర్వాత తల్లి విజయమ్మ ఎటూ తేల్చుకోలేని స్థితిలో చివరకు కూతురు పంచన చేరిపోయారు. ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అన్నాచెల్లెళ్లయిన వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఇద్దరు వేర్వేరు పార్టీల్లో ఉంటూ అధికారం కోస ప్రయత్నిస్తున్నారు. జగన్ ను ఓడించడమే లక్ష్యంగా గత ఎన్నికల్లో షర్మిల పనిచేశారంటే ఇక వారు కలవడం అనేది కుదరదన్నది స్పష్టమయింది. ఇక తాజాగా తెలంగాణలోనూ 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండటంతో పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదు. కేటీఆర్ రాష్ట్ర మంత్రిగా, కవిత నాడు ఎంపీగా ఢిల్లీ రాజకీయాలకు పరిమితమయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో కవిత ఎంపీగా ఓడిపోవడంతో పాటు 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడంతో అన్నా చెల్లెళ్ల మధ్య గొడవలు తారా స్థాయికి చేరుకున్నాయి. కవిత నేరుగా కేటీఆర్ ను విమర్శిస్తూ మాట్లాడుతున్నారంటే ఆమె టార్గెట్ అన్న అని అర్థమవుతుంది. అన్న తనను తండ్రికి దూరం చేస్తున్నారని, పార్టీలో తనకు, తన వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడానికి సోదరుడు కేటీఆర్ కారణమని నమ్ముతున్నారు. అందుకే ఆమె బరస్ట్ అవుతున్నారు. ఇక వీరిద్దరూ కలసి నడిచేది కాదన్నది నేడు కవిత చేసిన వ్యాఖ్యలతో అర్థమయింది. కేసీఆర్ కళ్ల ముందే కూతురు, కొడుకు కొట్లాట ఆయనకు మాత్రం తలనొప్పిగా తయారయిందనే చెప్పాలి. మొత్తం మీద అన్నా చెల్లెళ్ల ఆధిపత్య పోరు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం హాట్ టాపిక్ గా మారింది.

# మురికి కాలువలో పసికందుల మృతదేహాలు

తిరుపతి మే 31, (

గూడూరు పట్టణం అశోక్ నగర్ సమీపంలో దారుణం చోటుచేసుకుంది,మురికి కాలువలో గర్భస్త కవల పసికందుల మృతదేహాలు వుండడం స్థానికంగా కలకలం రేపింది... పసికందుల మృతదేహాలను కాలువలో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు... శిశువుల మృతదేహాలు కాలువలోకి కొట్టుకు వచ్చాయా ? లేక ఎవరైనా తెచ్చి పడేశారా అన్న కోణంలో స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు...చెత్తను తొలగించే క్రమంలో శిశువుల మృతదేహాలు బయటపడినట్లు స్థానికులు వెల్లడించారు...పసికందుల మృతదేహాలను చూసినందుకు స్థానికులు గమిగూడారు... మనవత్వం మరిచి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

==================================

# ప్రైవేటు బస్సు బోల్తా? ప్రయాణాకకు గాయాలు

ఏలూరు జిల్లా

భీమడోలు/ దెందులూరు జాతీయ రహదారిలో రాజమండ్రి నుండి హైదరాబాద్ వెళుతున్న ఇంటర్ సిటీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సరిగ్గా నాగ హనుమాన్ ఆయిల్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి అదుపుతప్పింది. విజయవాడ రోడ్డు నుండి దాటుకొని రాజమండ్రి రోడ్డులోకి వచ్చి వంతెనపై ఉన్న పూల కుండీలను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో 16 మందికి గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది. 108 సిబ్బంది క్షతగాత్రులను బస్సు నుండి బయటకు తీశారు. వారిని మూడు అంబులెన్సులలో ఏలూరు సర్వేజనాస్పత్రికి తరలించారు. బస్సు బోల్తా పడిన సమయంలో బస్సు కింద ఒక ప్రయాణికుడు చిక్కుకున్నట్లు తెలుస్తుంది. క్రేన్ సహాయంతో బస్సును తిరిగి పైకి లేపి, ట్రాఫిక్ ని క్లియర్ చేసారు. ఆసుపత్రికి చేరుకున్న క్షతగాత్రులలో 19 ఏళ్ల యువతి పరిస్థితి విషమంగా వుందని సమాచారం.

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్...

కడప, మే 31,

కడపలో నిర్వహించిన మహానాడు చివరి రోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం చేశారు. సాధారణంగా చంద్రబాబు మైకు పట్టుకుంటే వదిలే రకం కాదన్న భావన ఉంది. ఈ దఫా కూడా అదే జరిగింది. అయితే.. ఈ సారి మైకు పట్టుకుని గంటల తరబడి ఆయన ప్రసంగించినా.. మెరుపులు కురిపించారు. ప్రజల్లో అభివృద్ధి బీజాలు వేశారు. దీంతో కృతకంగా సాగుతుందని ముందు అనుకున్నా.. చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. మరీ ముఖ్యంగ ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనే నినాదాన్న అందుకుని చంద్రబాబు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తద్వారా ఆయన ఎవరిని హెచ్చరించారో.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు మోడీ చెక్ పెట్టారని.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ ద్వారా ఆర్థిక నేరస్తులను ఏరేస్తామని ఆయన శపథం చేశారు. ఇది మంచి పరిణామమే. అయితే.. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న. పైకి ఎన్నయినా చెప్పుకోవచ్చు. కానీ, ఎన్నికల విషయానికి వస్తే.. ప్రతి ఐదేళ్లకు ఎన్నికల ఖర్చు పెరుగు తూనే ఉంది. ఎక్కడా ఎవరూ తక్కువగా ఖర్చు చేస్తున్న దాఖలు కనిపించడం లేదు. అసెంబ్లీ నియోజక వర్గంలో 30 కోట్లు ఖర్చు పెట్టడం మంచి నీళ్ల ప్రాయంగా మారిన నేటి ఎన్నికల రాజకీయాల్లో క్లీన్ పాలిటిక్స్ అనే మాట.. వినేందుకు బాగానే ఉన్నా.. చేసేందుకు మాత్రం అడ్డంకులు సొంత పార్టీలోనే వినిపిస్తున్నాయి. తమకు డబ్బులు ముట్టలేదని.. తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికల వేళ.. దాడులు చేసిన ఓటర్లు దీనికి ఉదాహరణ. ఒకవేళ.. తాను చెబుతున్న ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌ను ప్రత్యర్థుల వరకే పరిమితం చేయాలని అనుకుంటే.. అది సాధ్యం కావొచ్చు. కానీ.. సొంతపార్టీ పరిస్థితిని అంచనా వేసుకుంటే.. మాత్రం ఇది చేయలేక పోవచ్చు. అప్పుడు మళ్లీ చంద్రబాబుకు ఎదురు ప్రశ్నలు.. సవాళ్లు కూడా ఎదురవుతాయి. కాబట్టి.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనేది పైకి చెబుతున్నంత ఈజీ కాదు. రాజకీయాల్లో నాయకులు ఉంటారు. వారికి ప్రత్యర్థులు కూడా ఉంటారు. అయితే.. ఎవరు ఎలాంటి వారు? అనేది తెలుసుకోవడం నాయకులకు.. పార్టీలకు కూడా తెలియాల్సి ఉంది. ఈ విషయంలో చాలా మంది నాయకులు తప్పులు చేస్తుంటారు. అందుకే.. వెనుకబడి పోతుంటారు. కానీ.. ఈ వ్యవహారంలో రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో చంద్రబాబు స్టయిల్ వేరు. ఆయన దూకుడు వేరు. ఒకరకంగా చెప్పాలంటే.. చంద్రబాబు విశ్వరూపమే వేరు. ఈ విషయాన్ని జగన్ అంచనా వేయలేకపోతే.. పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోతుందని పరిశీలకులు చెబుతున్నారు. చంద్రబాబు అంటే.. కేవలం నాయకుడు.. ఒక పార్టీ అధినేతగానే కాదు.. ఆయన ప్రజలను తనవైపు తిప్పుకోవడంలో దిట్ట. ప్రచారం చేయడంలో స్కాలర్. ప్రజలను మలుపుతిప్పుకొనే వ్యూహాలు వేయడంలోనూ.. ఆయన నెంబర్ 1. ఇది 2014, 2024 ఎన్నికల్లోనూ.. చంద్రబాబుకు కలిసి వచ్చింది. ఆయన దూకుడు, ప్రచారం వంటివి కలిసివచ్చాయి. అంతేకాదు.. రాజకీయాల్లో కావాల్సిన మరో కీలక అంశం ? పదిమందిని పోగు చేయడం. ఈ విషయంలోనూ చంద్రబాబు సక్సెస్ అయ్యారు. గత తన పాలనలో మేలు జరిగిన వారిని ముందుండి నడిపించారు. వారందరిని ఏకమయ్యేలా చేశారు. సొంత ఖర్చులు పెట్టుకుని ముందుకు ఉరికేలా చేశారు. నాయకులకు నిర్ణీత లక్ష్యాలు విధించారు. ఫలితంగా భారీ ప్రచారం.. భారీ యూటర్న్‌లు 2024లో స్పష్టంగా కనిపించాయి. మరీ ముఖ్యంగా ప్రత్యర్థి లోపాలను తెలుసుకోవడంలోనూ చంద్రబాబు సక్సెస్ అయ్యారు. ఇప్పుడు ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. వైసీపీ అధినేత జగన్‌కు పార్టీ వర్గాల నుంచి అందిన నివేదికల్లో ఓ కీలక నాయకుడు.. ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రచార వ్యూహంలోనూ.. పార్టీని ప్రజలకు చేరువ చేయడంలోనూ.. జీరో నుంచి ప్రారంభించాలని 2024కు ముందు చంద్రబాబు ఇదేపని చేశారని ఆయన వెల్లడించారు. ఈ విషయంలోనే గత ప్రభుత్వంలో మేలు జరిగిన వారిని ఏకం చేసేలా చర్యలు ఉండాలని సూచించారు. చంద్రబాబు విశ్వరూపాన్ని తక్కువగా అంచనా వేయొద్దని.. కేవలం సింపతీని మాత్రమే నమ్ముకుంటే ఫలితం ఉండబోదని అంటున్నారు. మరి జగన్ ఏం చేస్తారో చూడాలి. చేస్తే.. మంచిదే. దీనికి చాలా సాహసం, ధైర్యం కావాలి. కానీ.. నిరంతర ప్రభుత్వం కోరుకుంటున్న దరిమిలా.. దీనిని ఏమేరకు సక్సెస్ చేస్తారన్నది చూడాలి.

# కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో శ్రమదానం పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్..

భద్రాద్రి కొత్తగూడెం

పాల్వంచ మండలం, కిన్నెరసానిలోని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడల పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ కాంగ్రెస్ బునియాది ఆదివాసి కార్యకర్తల సమ్మేళనం ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో శ్రమదానం చేయాలనే సంకల్పంలో భాగంగా కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రముఖులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, శ్రమదానంలో చురుకుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రామచంద్రనాయక్, పాయం వెంకటేశ్వర్లు ఉన్నారు.

# సర్వే బాట పట్టిన పవన్

విజయవాడ, మే 31,

ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేసినా కొన్ని గణాంకాలు, పద్ధతులు పాటిస్తారు. ప్రతి విషయంలో ప్రజల నుంచి సంతృప్తిని కోరుకుంటారు. చివరికి మద్యంపైనా ఆయన సంతృప్తి పోల్లను లెక్కించుకున్నారు. అంటే ఇది తప్పుకాదు, ప్రజల అభిప్రాయాలను అన్ని విషయాల్లోనూ తెలుసుకునే ప్రక్రియ. తద్వారా ప్రభుత్వ విధానాలను సమీక్షించి, అవసరమైతే



మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును కూడా చంద్రబాబు అంచనా వేస్తూనే ఉన్నారు. ప్రజల అభిప్రాయాల మేరకు మార్పులు చేసుకుంటూ పాలనపై సంతృప్తిని సాధిస్తున్నారు. ఈ పరంపరలోనే కూటమి పార్టనర్ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సర్వేలు చేపడుతున్నారు. తన పార్టీ తరపున ఆయనతో పాటు ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారికి అప్పగించిన శాఖలు సహా తానే చూస్తున్న మూడు నాలుగు శాఖలలో అధికారుల పనితీరును తెలుసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? తాము ఏమి చేస్తున్నారు? అన్న విషయాలను సర్వే రూపంలో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా ప్రజలకు?పాలనకు మధ్య తేడాలు ఉంటే వాటిని అరికట్టేందుకు, మరింత మంచి పాలనను అందించేందుకు అవకాశం ఉందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టారు. మంత్రులుగా ఉన్న ముగ్గురిని తీసేస్తే, జనసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో నలుగురు నుంచి ఐదుగురి వ్యవహారం వివాదంగా మారిందని జనసేన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. వ్యక్తిగతంగానే కాకుండా కూటమి పరంగా కూడా ఈ అంశాలు సమస్యలుగా ఉన్నాయి. కూటమి పార్టీలతో కలిసిపనిచేయకపోవడం, స్థానిక నాయకులతో సంబంధాలు లేకపోవడం, నియోజకవర్గంలో ఆధిపత్య రాజకీయాలు వంటి అంశాలు జనసేన నేతల దృష్టికి వెళ్లాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కళ్యాణ్ లో కనిపిస్తుంది. అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కళ్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజకవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు. ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కళ్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై జనసేన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా విమర్శలు వస్తున్న ఎమ్మెల్యేలు, కలిసిపనిచేయని ఎమ్మెల్యేలు కూడా మార్పు దిశగా తమను తాము మార్చుకుంటారని అంచనా వేస్తున్నారు. మరి ఈ సర్వేలో ఏం జరుగుతుందో చూడాలి.

# వంశీ స్థానంలో పంకజశ్రీ

విజయవాడ, మే 31,

టీడీపీ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచి.. ఆ తర్వాత అధికార వైసీపీ పంచన చేరి లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ ప్రస్థానం ముగిసిందన్న వాదనలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. నిన్నటి దాకా అసలు రాజకీయం అంటేనే ఏమిటో తెలియకుండా? బయటి ప్రపంచానికే కనంపించకుండా ఉండిపోయిన ఆయన సతీమణి పంకజశ్రీ ఇప్పుడు ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు సిద్ధమైపోయారన్న వార్త మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మేరకు శనివారం జరగనున్న గన్నవరం వైసీపీ నియోజకవర్గస్థాయి సమావేశానికి మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పంకజశ్రీ కూడా హాజరు కానున్నారని, ఇందులోనే పంకజశ్రీ తన రాజకీయ రంగప్రవేశాన్ని ప్రకటిస్తారని సమాచారం.గన్నవరం నియోజకవర్గంలో ఏడాదిగా అసలు వైసీపీ కార్యక్రమాలే జరిగిన దాఖలా లేదు. 2024 ఎన్నికల్లో తనతో పాటు వైసీపీ కూడా చిత్తుగా ఓడటంతో గన్నవరం వదిలిన వంశీ నియోజకవర్గం వైపే చూడలేదు. తాజాగా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయనను పోలీసులు హైదరాబాద్ వెళ్లి మరీ అరెస్టు చేసి విజయవాడ తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయనను బెజవాడ జిల్లా జైలుకు తరలించారు. వంద రోజులకు పైగా వంశీ ఈ జైల్లోనే ఉంటున్నారు. అయితే అప్పటికే పలు అనారోగ్య సమస్యలు ఉన్న వంశీ? జైలు జీవితం కారణంగా మరింత అనారోగ్యానికి గురయ్యారు. గుర్తు పట్టలేనంతగా ఆయన మారిపోయారు. జైలు నుంచి బయటకు వచ్చినా వంశీ రాజకీయాల్లో యాక్టివ్ గా పాలుపంచుకుంటారా? అన్న దానిపై అందరిలోనూ అనుమానాలు ఉన్నాయి.వంశీ ఆరోగ్య పరిస్థితి, ఆయనపై నమోదై ఉన్న కేసులు, వాటి తీవ్రత తదితర అంశాలన్నింటినీ పరిశీలించిన వైసీపీ అధిష్ఠానం వంశీ స్థానంలో పంకజశ్రీని రంగంలోకి దించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని వంశీతో పాటు పంకజశ్రీకి చెప్పిన పార్టీ పెద్దలు? వారిని అందుకు ఒప్పించినట్లు సమాచారం. అయితే ఈ ప్రతిపాదనకు వంశీ తొలుత ఒప్పుకోకున్నా? ప్రస్తుత పరిస్థితులను ఆయన ముందు పెట్టగా అయిష్టంగానే ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇక పంకజశ్రీ తన భర్తను కేసుల నుంచి కాపాడుకునేందుకు తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఒక్కటే మార్గమన్న వైసీపీ నేతల వాదనలతో ఏమాత్రం ఆలోచించకుండానే ఒప్పేసుకున్నట్లు తెలుస్తోంది. విద్యావంతురాలైన పంకజశ్రీకి రాజకీయాలు కొత్తే అయినా.. పార్టీ మద్దతు ఉంటే రాణించే అవకాశాలున్నట్లు విశ్లేషణలు సాగుతున్నాయి.వంశీని రిటైర్డ్ హర్ట్ చేసి? పంకజశ్రీని రంగంలోకి దింపే దిశగా వైసీపీ కూడా భారీ వ్యూహాన్నే రచించినట్టు సమాచారం. 2024 ఎన్నికలు ముగిసిన నాటి నుంచి గన్నవరంలో వైసీపీ పేరే వినిపించడం లేదు. అసలు పార్టీ కార్యాలయం తలుపులు తీస్తున్నారో, లేదో కూడా తెలియదు. వంశీతో పాటు ఆయన ముఖ్య అనుచరులంతా కేసుల్లో ఇరుక్కుని అరెస్టు కావడమో..లేదంటే పరారీలో ఉండటమో చేస్తున్నారు. ఈ కారణంగా అసలు వైసీపీ మాటే గన్నవరంలో వినిపించడం లేదు. ఇలాంటి క్రమంలో వంశీ అనుచర గణమంతా ఇప్పటికే టీడీపీ బాట పడుతున్నారు. ఈ వలసలను ఆపాలంటే? నియోజకవర్గంలో ఎవరినో ఒకరిని రంగంలోకి దించాలి. అది వంశీ కుటుంబం నుంచి? ఆయన సతీమణి పంకజశ్రీ అయితే మరీ మంచిదన్న వాదనతోనే ఈ వ్యూహం రచించినట్లుగా తెలుస్తోంది.

# కొడాలి, పిన్నెల్లి బ్రదర్స్ అరెస్టేనా...

గుంటూరు, మే 31,

ఏపీ పాలిటిక్స్ సమ్‌థింగ్ డిఫరెంట్. ఎప్పుడు ఎవరిపై కేసులు నమోదవుతాయో..ఎప్పుడు ఎవరిని అరెస్ట్ చేస్తారో కూడా ఊహకందని పరిస్థితి. అందుకు తగ్గట్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫ్యాన్ పార్టీ లీడర్లను ఒకదాని తర్వాత మరో కేసు వెంటాడుతోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్‌తో మరోసారి వైసీపీ నేతల్లో టెన్షన్ మొదలైందట. ఇదే సమయంలో పిన్నెల్లి సోదరులపై మరో హత్యాయత్నం కేసు నమోదైంది.ఇప్పటికే చాలామంది వైసీపీ నేతలపై కేసులు ఫైల్ అయ్యాయి. వల్లభనేని వంశీ పలు కేసుల్లో జైలులోనే ఉంటూ..బెయిల్ కోసం లీగల్ ఫైట్ చేస్తున్నారు. మరోవైపు అనేక మంది వైసీపీ నేతలు ముందస్తు బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించారు. బెయిల్ దొరకని వారు పరారీలో ఉన్నారు. ఇలా పరారీలో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని లేటెస్ట్‌గా పోలీసులు అరెస్ట్ చేశారు.ఇక పిన్నెల్లి సోదరులది మరో కథ. ఓ డబుల్ మర్డర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి. పల్నాడు జిల్లా బొదిలవీడులో ఇద్దరిని కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసులో సోదురులపై కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఇద్దరూ పరారీలో ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక వీరు మాత్రమే కాదు..ఇప్పటికే పేర్నినాని, సజ్జల భార్గవ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలినాని..ఇలా ఎంతో మంది వైసీపీ నేతలపై కేసులు నమోదయ్యాయి. ఇప్పుడీ నేతలంతా లీగల్ టీమ్‌ను పెట్టుకుని కోర్టులకు తిరుగుతున్నారు.అయితే ఇక్కడ అధికార పార్టీ ఆవేశంగా కాకుండా ఆలోచనతో ముందుకు వెళుతున్నట్టు కనిపిస్తోంది. రాత్రికి రాత్రి అరెస్టులు చేయడం కాకుండా..న్యాయపరంగా అన్ని అవకాశాలు ఇస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు వెళ్లే అవకాశాలు ఇస్తున్నారు. అంతేకాదు గతంలో వారు చేసిన అక్రమాలు, దాడులు ఏవైనా ఉంటే అందుకు సంబంధించిన వీడియోలు, ఆధారాలతో ప్రూఫ్స్ బయటికి తీస్తున్నారు. ఇలా పక్కగా నేతలను లాక్ చేస్తున్నారు. ఇప్పటికే కాకాణి, పిన్నెల్లి సోదరులకు ఉచ్చు బిగిసినట్లే అంటున్నారు. రెడ్‌బుక్ మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని జగన్ అంటుంటే..ఎర్ర రంగును చూస్తే భయపడిపోతున్నారని లోకేశ్ రివర్స్ అటాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీకి జూన్ నెల టెన్షన్ పట్టుకుందట. అసలే ఇప్పుడు లిక్కర్ స్కామ్ కేసు ఇన్వెస్టిగేషన్ నడుస్తోంది. ఓవైపు సిట్..ఇంకోవైపు ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి. కీలక నిందితులను విచారించి..అసలు సూత్రధారి ఎవరో తేల్చే పనిలో పడ్డాయి దర్యాప్తు సంస్థలు. ఇలాంటి సిచ్యువేషన్‌లో మరో నాలుగైదు రోజుల్లోనే ఇద్దరు కీలక నేతల అరెస్టులు ఉంటాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అది కూడా లిక్కర్ స్కామ్‌లోనని అంటున్నారు.అయితే ఇప్పటివరకు ఏపీలో అందరూ అనుకున్నట్లు, ఊహించినట్లు అరెస్టులు జరగడం లేదు. కొడాలి నాని అరెస్టుపై చాలా రోజులుగా లీక్స్ వస్తున్నాయ్. కానీ ఆయన అరెస్ట్ ఆలస్యం అవుతూ వస్తోంది. దాంతో ఇప్పటికే ప్రచారంలో ఉన్న నేతలను అరెస్ట్ చేస్తారా లేక ఏదైనా కొత్త కేసు తెరమీదకు వచ్చే అవకాశం ఉందా అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి.నెక్స్ట్ అరెస్టులు లిక్కర్ స్కామ్ కేసులోనే ఉంటే అది ఏపీ పాలిటిక్స్‌లో మరో సెన్సేషనల్ కేసు కానుంది. ఎందుకంటే వైసీపీ అధినేత టార్గెట్‌గానే లిక్కర్ ఫైల్స్ కథేంటో తేల్చే పనిలో ఉన్నాయట దర్యాప్తు సంస్థలు. అదే జరిగితే వైసీపీ అధినేతకు సన్నిహితంగా ఉన్న ఓ మాజీ మంత్రితో పాటు, ప్రస్తుత వైసీపీ సిట్టింగ్ ఎంపీ అరెస్ట్ కావొచ్చన్న టాక్ వినిపిస్తోంది. అదీ కాకపోతే కొడాలినాని, పిన్నెల్లి బ్రదర్స్‌ను అదుపులోకి తీసుకునే అవకాశం లేకపోలేదంటున్నారు. ఇకపై కేసుల ఉచ్చులో చిక్కుకోబోయేది ఎవరన్నది చూడాలి మరి.

# చంద్రబాబు మార్క్ వ్యూహం.

కడప, మే 31,



చంద్రబాబు. ఆయన మార్క్ అభివృద్ధే వేరు. పొలిటికల్ వ్యూహలే సెపరేటు. 35 ఏళ్ల రాజకీయ అనుభవం, అంతకు మించి అడ్మినిస్ట్రేషన్ స్కిల్స్‌తో ఎప్పుడేం చేయాలి..ఎప్పుడు ఏ డెసిషన్ తీసుకుంటే బాగుంటుందో ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియదేమో. అంతలా స్ట్రాటజీ ప్లే చేసి వర్కౌట్ చేస్తూ వస్తుండటం బాబు స్పెషాలిటీ. అడ్మినిస్ట్రేషన్, కమ్యూనికేషన్స్ విషయంలో చంద్రబాబుకు తిరుగులేని బ్రాండ్ ఇమేజ్ ఉంది. ఇప్పుడు మరోసారి ఆల్ ఇండియా లెవెల్‌లో ఆయన చక్రం తిప్పుతున్నారు.కేంద్రంలో బీజేపీకి 240 సీట్లే రావడంతో..మిత్రపక్షాలపై ఆధారపడి సంకీర్ణ ప్రభుత్వం నడుస్తోంది. దాంతో టీడీపీకి ప్రాధాన్యం పెరిగింది. చంద్రబాబు చెప్పిందే వేదం అనే పరిస్థితి. ఆయనే కింగ్ మేకర్ అయినట్లు మారింది రాజకీయం. అయినా ఆయన ఏ మాత్రం లైన్ దాటడం లేదు. తన అవసరం ఉందన్న స్థాయి డిమాండ్లు కూడా చేయట్లేదు. బీజేపీతో, మోదీతో సఖ్యతతో ఉంటూ..ఏపీ అభివృద్ధికి స్ట్రాంగ్ పునాదులు వేస్తున్నారు.తన పార్టీకి పదవులు, తన రాజకీయ అవసరాల కంటే..నమ్మి అధికార మిచ్చిన ప్రజల ఆశలు నెరవేరాలంటే..కేంద్రం నుంచి నిధులు రావాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారు చంద్రబాబు. అందుకే నో ఇగోస్..ఓన్లీ డెవలప్‌మెంట్ పాలసీ అంటూ ముందుకెళ్తున్నారు. మహానాడు వేదికపై మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించడం కూడా ఆయన మార్క్ స్ట్రాటజీ అంటున్నారు. నిజానికి మహానాడు అనేది టీడీపీ పార్టీ పండుగ. అయినా ఆ వేదిక కూటమి ప్రస్తావన తెస్తూ..మోదీ పాలనను పొగిడి..కూటమి అవసరాన్ని..ఏపీ అభివృద్ధి కోసం మోదీతో కలిసి పనిచేస్తున్న తీరును చెప్పకనే చెప్పారు చంద్రబాబు.రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ ఆర్థిక ప్రయోజనాలు సాధించడమే లక్ష్యంగా..చంద్రబాబు కేంద్రంతో లావాదేవీల తరహా సంబంధాన్ని నడుపుతున్నారనేది ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. గతంలో యునైటెడ్ ఫ్రంట్, వాజ్‌పేయి ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిచ్చిన అనుభవం, తనకున్న పరిపాలనా దక్షతతో..ఏపీకి నిధులు తెస్తున్నారు. బీజేపీ మద్దతు లేకున్నా ఏపీలో నెగ్గుకురాగల సామర్థ్యం చంద్రబాబుకు ఉన్నప్పటికీ, కేంద్రంతో సయోధ్యకే ఆయన ప్రాధాన్యమిస్తుండడానికి కారణం రాష్ట్ర అభివృద్ధి ఎజెండానే అంటున్నారు.అదే ఎన్డీయే కూటమిలో ఉన్న నితీశ్ కుమార్ వ్యక్తిగత రాజకీయ అవసరాల కోసమే కేంద్రాన్ని, బీజేపీని వాడుకుంటున్నారన్న చర్చ ఉంది. బాబు మాత్రం అందుకు భిన్నంగా..బీజేపీకి దగ్గరగా..ఏపీ ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా వ్యవహరిస్తున్నారన్న ఒపీనియన్స్ ఉన్నాయ్. 2024 జూన్‌లో ఎన్నికల ఫలితాలు వచ్చాక చంద్రబాబు ఢిల్లీ వెళ్లే వరకు ఆయన స్టాండ్ ఏంటో క్లారిటీ లేక పొలిటికల్ సస్పెన్స్ కంటిన్యూ అయింది. మోదీనే తమ నాయకుడని చెప్పి..అన్ని ఊహాగానాలకు తెరదించి ఇప్పటికీ అదే స్టాండ్ మీద ఉన్నారు చంద్రబాబు. మహానాడులో కేంద్రమంత్రి పెమ్మసాని చెప్పినట్లు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు రాబట్టడంలో కూడా తన మార్క్ చూపిస్తున్నారు టీడీపీ అధినేత.అడ్మినిస్ట్రేషన్ బాగా తెలిసిన బాబుకు..ఢిల్లీ స్థాయిలో ఏపీకి సంబంధించిన ప్రయోజనాలను ఎలా పొందాలో వ్యూహాత్మక ప్లాన్స్ అమలు చేస్తారనడంలో డౌటే లేదు. ఏపీ అభివృద్ధి కోసం బాబు ఏదైనా అడిగితే కేంద్ర మంత్రులు కాదనలేని పరిస్థితి. అది అమరావతి రింగ్‌రోడ్ అయినా..రాజధాని అభివృద్ధి కోసం నిధులైనా..కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి నిధులు తెస్తున్నారు. అలా తన అనుభవం, అడ్మినిస్ట్రేషన్ స్కిల్స్, ఫ్యూచర్ బేస్డ్ డెవలప్‌మెంట్ ప్లాన్స్‌తో నవ్యాంధ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారు చంద్రబాబు. అందుకే బాబు రూటే సెపరేటు అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.

# పని చేయని టోల్ ప్లాజా స్కానర్

## భారీగా ట్రాఫిక్ జాం

నల్గొండ హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి పై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. పంతంగి టోల్ వద్ద టోల్ ప్లాజా స్కానర్ లు సాంకేతికంగా మొరాయించడంతో భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారుల ఆగ్రహం పెరిగిపోవడంతో టోల్ సిబ్బంది వసూలు చేయకుండా వాహనాలను వదిలిపెడుతున్నారు.విజయవాడ వైపు వెళ్లే వాహనాల ప్రవాహం పెరగడంతో టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సమయంలో టోల్ వసూలు వ్యవస్థ సాంకేతికంగా మొరాయించడంతో స్కానింగ్ సమస్యలు, గేట్లు సరిగా పనిచేయకపోవడంతో వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోయాయి. వాహనదారులు ఆగ్రహంతో టోల్ సిబ్బందిని నిలదీసారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సాఫ్ట్వేర్ ప్రాబ్లెం కారణంగా ఫాస్ట్ ట్యాగ్ పని చేయకపోవడం, టోల్ సర్వర్ స్పందించకపోవడంతో హనాల రద్దీ పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో జామును తగ్గించేందుకు సిబ్బంది టోల్ వసూలు లేకుండానే వాహనాలను వదిలిపెడుతున్నారు తరచూ ఇలాగే సమస్యలు తలెత్తుతుండడం పట్ల వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తూ టోల్ నిర్వహణపై ప్రశ్నలు వేస్తున్నారు. ప్రముఖ హైవేపై ఇలాంటి అవ్యవస్థలు ప్రయాణికుల ఊపిరి పట్టేస్తున్నాయి.అధికారులు, టోల్ నిర్వాహకులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏరియా ఆసుపత్రిలో కరెంట్ కష్టాలు

జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కరెంట్ పోతే రోగులకు కష్టాలు తప్పడం లేదు. ఆస్పత్రిలో జనరేటర్లు సరిగా పనిచేయకపోవడంతో కరెంట్ లేని సమయంలో చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయి. దింతో చేసేదిమి లేక సెల్ఫోన్ టార్చ్ లైట్ వెలుతురులో రోగులకు చికిత్స అందించాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ ఆస్పత్రి జాతీయ రహదారి 65 పక్కనే ఉంటుంది. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో ఓపీ, ఇన్ పేషంట్ రోగులు వైద్య చికిత్సల కోసం ఇక్కడికి వస్తుంటారు. నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా ఉన్న ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు కూడా జరుగుతుంటాయి, దీంతో ప్రతి రోజు రద్దీగా ఉంటుంది. అనివార్య కారణాల వల్ల విద్యుత్ నిలిచిపోయినప్పుడు జనరేటర్లను ఆన్ చేయాలి. కానీ జరనేటర్లు పూర్తిస్థాయిలో పనిచే యడంలేదని తెలిసింది. దింతో తప్పనిసరి పరిస్థితిలో వైద్య సిబ్బంది సెల్ ఫోన్ టార్చ్ లైట్ లతో వైద్య సేవలందిస్తున్నారు. అధికారులు స్పందించి జనరేట్లరు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని రోగులు, బంధువులు కోరుతున్నారు.

# మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య

హైదరాబాద్

మాదాపూర్ లో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మాదాపూర్ యశోద హాస్పిటల్ వేనుక తన తల్లి జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి స్నేహితులతో కలిసి మణికోండ ప్రాంతానికి చేందిన జయంత్ గౌడ్ (21) వచ్చాడు. జయంత్ గౌడ్ స్నేహితులతో మద్యం సేవిస్తుండగా బంగారం,డబ్బుల కోసం కత్తులతో ముగ్గురు దుండగులు బెదిరించారు. మద్యం మత్తులో వారితో గోడవకు దిగడంతో జయంత్ పై కత్తులతో దుండగులు దాడి చేసారు. కత్తి దాడిలో జయంత్ మృతి చెందాడు. .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకి తరలించారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లారీ, ఆటో ట్రాలీ ఢీ? ఒకరు మృతి

హైదరాబాద్

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినరోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. 13 మందికి గాయాలు అయ్యాయి. గోపనపల్లి ఎన్టీఆర్ నగర్ నుండి వట్టినాగులపల్లి కి 14 మంది కూలీలతో ట్రాలీ ఆటో వెళ్తుంది.. ఎదురుగా ఆర్ఎంసి లారీ వేగంగా,నిర్లక్ష్యంగా వచ్చి కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటోను ఢీకొంది. దాంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాలీలో వెళుతున్న 14 మందికి తీవ్ర గాయాలు కావడంతో ,చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. అందులో చికిత్స పొందుతూ దిల్ కుష్ అనే వ్యక్తి మృతి చెందాడు.

# ఎమ్మెల్యే యరపతినేని ఆదేశాలతో పెన్షన్లు పంపిణీ

పిడుగురాళ్ల,పట్టణంలోని పాత మాదిగ పల్లె 17 వార్డు నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోస పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని పిడుగురాళ్ల పట్టణ టిడిపి అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, మే నెలకి సంబంధించి ఒకటవ తారీకు ఆదివారం సెలవు రోజు కావటం తో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం ఒకరోజు ముందుగానే అనగా 31 శనివారం ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిమంద డేవిడ్ రాజు తెలిపారు.

# పెన్షన్లు పంపిణి చేపిన రాష్ట్ర శాలివాహన (కుమ్మరి) సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్

విజయవాడ

విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ఆదేశాలు మేరకు మే 31వ తేదీ తెల్లవారుజామున ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రెండవ డివిజన్ గుణదల కుమ్మరి బజార్ నందు లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమాని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ శాలివాహన (కుమ్మరి) సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం శుభపరిణామమని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా పెన్షన్లు పెంపుదల చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒక ఆర్థిక భరోసా గా ఉంటుందన్నారు. తూర్పు ఎమ్మెల్యే గెద్దె రామ్మోహన్రావు కూడా ప్రతినిత్యం పేద వాళ్ళ ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంతో నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా శాలివాహన (కుమ్మరి) సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైనందుకు స్థానికంగా ఉన్న కుమ్మరి కాలనీ పెద్దలు, పేరేపి ఈశ్వర్ ని పుష్పగుచ్చాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# రాజన్న ఆలయంలో ఆగని కోడెల మృత్యుఘోష

రాజన్న సిరిసిల్ల

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో కోడెల మృత్యుఘోష ఆగడంలేదు. తాజాగా శుక్రవారం రాత్రివరకు మరో ఐదు కోడెలు మృతి చెందాయి. పదుల సంఖ్యలో కోడెలు మృత్యువాత పడుతున్నా దేవాదాయ శాఖ అధికారులు సరిగా స్పందించడంలేదు. కలెక్టర్ ఆదేశాలతో పశు వైద్యాధికారులు పరిశీలన చేసారు. అనారోగ్యంతో మృతి చెందుతున్నాయని నివేదిక ఇచ్చారు. కోడెల మొక్కు ఆదాయం పై ఉన్న శ్రద్ధ కోడెల ఆలనాపాలన పై ఆలయ అధికారులకు లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 24 గంటల వ్యవధిలో 13 కోడెల మృతి పై సర్వత్రా ఆందోళన నెలకొంది. గోశాలలో కోడెల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని హిందూ సంఘాల డిమాండ్. ఆలయ ఈవో వినోద్ రెడ్డి సెలవు పై వెళ్లారు. .

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ**

**జూన్ లో తల్లికి వందనం రూ.15 వేలు**

**ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,**

కొత్త చెరువు/బుక్కపట్నం /పుట్టపర్తి :

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజవర్గం లోని కొత్త చెరువు మండలం నాగిరెడ్డిపల్లి , ఇరగం పల్లి లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ పేదలకు సకాలంలో పింఛన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఇంటిలో చదువుకొనే ప్రతి విద్యార్థికి జూన్ మాసంలో రూ.15 వేలు తల్లికి వందనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తామని పేర్కొన్నారు. ఇరగాం పల్లి నుంచి తలమర్లకు సుమారు 2 .56 కిలోమీటర్లు తారు రోడ్డు రూ.94 లక్షలు మంజురైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని , ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా పిర్యాదు చేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. మంచి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఉండాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అతి త్వరలో తల్లికి వందనం కింద చదువుకొనే పిల్లల తల్లి ఖాతాలోకి డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 18 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం బుక్కపట్నం మండల కేంద్రంలో కోట వీధిలో ,జానకంపల్లి లో ,పుట్టపర్తి మున్సిపాలిటీలోనీ కర్ణాటక నాగేపల్లి లో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు, మండల కన్వీనర్లు శ్రీనివాసులు ,రామకృష్ణ ,మల్లి రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, మైలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

=======================================

# లిక్కర్ కేసు విచారణ
# అసలు టార్గెట్ ఎవరు..

విజయవాడ, మే 31, (

మద్యం కుంభకోణంలో అంతిమ ఘట్టం ప్రారంభమైందా? 'అంతిమ లబ్ధిదారుడు' ఎవరన్నది తేలిపోనుందా? అసలు సిసలైన అంకం మొదలైందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఏపీలో లిక్కర్ స్కాం సంచలనం రేపుతోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత దీనిపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సీఐడీతో పాటు పోలీసులు రంగంలోకి కీలక ఆధారాలు సేకరించారు. దీంతో భారీగా అవినీతి జరిగిందని.. అవినీతి సొమ్మును హవాలా రూపంలో విదేశాలకు తరలించేశారని విచారణలో తేలింది. మరోవైపు ఇదే కేసులో ఏ5 నిందితుడుగా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సైతం సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని తేల్చేశారు. అవసరమైతే విచారణకు పిలిస్తే మరిన్ని ఆధారాలు ఇస్తానని చెప్పుకొచ్చారు. దీంతో ప్రత్యేక నోటీసు ఇచ్చిన సిట్ విజయసాయిరెడ్డిని సుదీర్ఘంగా విచారించింది. ఆయన వాంగ్మూలాన్ని సేకరించింది. అటు తరువాతే వరుసగా అరెస్టులు ప్రారంభమయ్యాయి. అప్పటి సీఎంవో అధికారి, ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పబాలాజీలను అరెస్టు చేశారు. ఇప్పుడు ఆ నలుగుర్ని కోర్టు అనుమతి మేరకు కస్టడీలోకి తీసుకుంది సిట్. దీంతో అంతిమ లబ్దిదారుడు ఎవరన్నది తేలిపోనుంది.వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో పేరుకే కేబినెట్, పేరుకే ప్రజాప్రతినిధులు అన్నట్టు పరిస్థితి ఉండేది. మొత్తం వ్యవహారాలన్ని ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా ఉన్న ధనుంజయరెడ్డి చూసేవారు. ఆయన కనుసన్నల్లోనే ప్రభుత్వ పాలన, వైసీపీ వ్యవహారాలన్నీ జరిగేవన్న విమర్శలున్నాయి. ఎన్నికల ఫలితాలు అనంతరం ఎక్కువ మంది వైసీపీ నేతలు నిందించింది ధనుంజయరెడ్డినే. మరోవైపు జగన్ ఓఎస్డీగా పని చేసి క్రిష్ణమోహన్ రెడ్డికి సైతం ఇందులో పాత్ర ఉందని తేలింది. మరోవైపు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గా ఉన్నారు గోవిందప్ప బాలాజీ. ఈయన జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయుడు. రాజ్ కసిరెడ్డి గురించి చెప్పనవసరం లేదు. 2019 ఎన్నికల్లో జనసేన తరుపున పోటీచేసి ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన తరువాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అటు తరువాత ఐటీ సలహాదారుడుగా పదవి పొందారు. అప్పుడే లిక్కర్ స్కాంను రూపొందించడంలో ఈయనదే కీలక పాత్ర అని తేలిది. ఇప్పుడు ఈ నలుగురు సిట్ కస్టడీలోకి రావడంతో కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. అంతిమ లబ్దిదారుడు ఎవరనేది తేలనుంది.వీరంతా మద్యం పాలసీలో భాగంగా ప్రభుత్వ మద్యం దుకణాలకు మద్యం సరఫరా చేసే సంస్థల నుంచి భారీగా ముడుపులు వసూలు చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఇందులో రాజ్ కసిరెడ్డి అసలు సూత్రధారిగా విచారణలో తేలినట్టు సమాచారం. మద్యం సరఫరా చేసే కంపెనీల నుంచి ..ప్రతి సీసాకు రూ.50 వరకూ కమిషన్ ఇవ్వాలని ప్రతిపాదన చేసి అమలుచేసింది ఈయనేనన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ ప్రతిపాదన రావడంతో ప్రీమియం మద్యం బ్రాండ్ల కంపెనీలన్నీ పక్కకు తప్పుకున్నట్టు తెలుస్తోంది. అటు డిస్టలరీను బెదిరించి బలవంతంగా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి స్వాధీనం చేసుకున్నట్టు ఆరోపణలున్నాయి. తరచూ వీరంతా మద్యం సరఫరాదారులతో సమావేశమయ్యేవారని సిట్ గుర్తించినట్టు తెలుస్తోంది. అయితే అంతిమ లబ్దిదారుడు, బిగ్ బాస్ ఎవరనేది లక్ష్యంగా సిట్ విచారణ జరపనున్నట్టు సమాచారం.

# పిఠాపురంపై పక్కా ప్లాన్

కాకినాడ, మే 31

పిఠాపురం నియోజకవర్గం.. 2024 ఎన్నికల తర్వాత నిత్యం హాట్ టాపిక్ గానే ఉంటుంది. దానికి కారణం అక్కడ పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహించడమే. 2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. పొత్తులో భాగంగా ఆ సీటు నుంచి పోటీ చేస్తానని చెప్పారు. దీంతో అప్పటివరకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధపడిన వర్మ డిఫెన్స్ లో పడ్డారు. అధినేత చంద్రబాబు సముదాయించడంతో సమ్మతించారు. పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కృషి చేశారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత నిత్యం వివాదాస్పదం అవుతోంది పిఠాపురం నియోజకవర్గం. పిఠాపురంలో గెలుపులో కీలక భాగస్వామ్యం టిడిపిదేనని ఆ పార్టీ వారు చెబుతుండగా.. కాదు కాదు జనసేన దేనిని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో అయిష్టంగానే ఆ రెండు పార్టీలు కలిసి ఉంటున్నాయి. రాష్ట్రమంతటా ఒక లెక్క.. పిఠాపురంలో మరో లెక్క అన్నట్టు పరిస్థితి ఉంది. పైకి బాగానే కనిపిస్తున్న అక్కడ స్థానికంగా రెండు పార్టీల శ్రేణుల మనసులు మాత్రం కలవడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో కడపలో జరిగిన మహానాడులో పిఠాపురం టిడిపి నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్కడి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి గురించి గట్టిగానే తమ అభిప్రాయాలను వెల్లడించారు.వాస్తవానికి ఎన్నికల ప్రచారంలోఇక్కడి టిడిపి నేతలకు ప్రాధాన్యత దక్కింది. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న వర్మకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు పవన్ కళ్యాణ్. వర్మ సైతం పవన్ విషయంలో ప్రత్యేక గౌరవం ఇస్తూ ముందుకు సాగారు. అయితే ఎన్నికల ఫలితాల తరువాత, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత.. పూర్తిగా సీన్ మారింది. టిడిపి వర్మకు ప్రాధాన్యత తగ్గుతూ వస్తోంది. పైగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని వర్మకు హామీ ఇచ్చారు. అయితే ఆయన కంటే ముందే మెగా బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దీంతో వర్మ అభిమానులతో పాటు టిడిపి శ్రేణుల్లో ఒక రకమైన ఆవేదన వ్యక్తం అవుతోంది. వర్మకి పదవి ఇవ్వలేదన్న అసంతృప్తి ఒకవైపు.. ఇక్కడ జనసేన నేతలు లెక్క చేయడం లేదని మరోవైపు.. టిడిపి శ్రేణులకు బాధ వెంటాడుతోంది.సరిగ్గా ఇటువంటి సమయంలోనే మెగా బ్రదర్ నాగబాబు చేసిన హాట్ కామెంట్స్ రెండు పార్టీల మధ్య దూరం పెంచింది. జనసేన ప్లీనరీని పిఠాపురంలో నిర్వహించారు. ఈ సభలో నాగబాబు మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో గెలుపు పవన్ కళ్యాణ్ దేనని.. అందుకు కారణం కామేనని ఎవరైనా అనుకుంటే అంతకంటే కర్మ ఉండదని తేల్చి చెప్పడంతో ఒక రకమైన భిన్న వాతావరణం కనిపించింది. ఇది వర్మ కు కౌంటర్ ఇచ్చినట్లు అయింది. అప్పటినుంచి రెండు పార్టీల మధ్య గ్యాప్ ప్రారంభం అయింది. అలాగని రెండు పార్టీల హై కమాండ్లు స్పందించే అవకాశం లేదు. అప్పటినుంచి ఆ గ్యాప్ కొనసాగుతూనే ఉంది. రెండు పార్టీల శ్రేణులు కలిసి పనిచేస్తున్న.. మనసులు మాత్రం కలవలేదు. నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసి నేరుగా పిఠాపురం వచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆ సమయంలో సైతం టిడిపి కార్యకర్తలు వర్మ పేరుతో నినాదాలు చేసి నాగబాబు కు షాక్ ఇచ్చారు.కడపలో జరిగిన మహానాడుకు పిఠాపురం నియోజకవర్గం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. ఈ సందర్భంగా పిఠాపురంలో పరిస్థితిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తే టిడిపి నేతలు ఆసక్తికరంగా సమాధానాలు చెప్పారు. పిఠాపురం టిడిపి అడ్డా అని తేల్చేశారు. టిడిపికి అక్కడ ఆదరణ తగ్గలేదని.. వర్మ నాయకత్వంలో తామంతా పని చేస్తామని తేల్చి చెప్పారు. ఎక్కడ జనసేన పేరు ఎత్తకుండా.. తాము తెలుగుదేశం పార్టీ పరంగానే కొనసాగుతామని.. వర్మ నాయకత్వంలో పనిచేస్తామని చెప్పడం విశేషం.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం 50 వార్డ్ లో పెన్షన్ పంపిణీ

విశాఖపట్నం

విశాఖ ఉత్తర నియోజకవర్గం 50 వార్డ్ లో పెన్షన్ పంపిణీ లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు,వి ఎమ్ ఆర్ డి ఏ చైర్మన్ ఎమ్.వి. ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కు అండగా కూటమి ఉంటుంది. జూన్ నెల నుంచి ఏకంగా 70 వేల మందికి పైగా కొత్తగా పెన్షన్ల పంపిణీకి చేసాం. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇప్పటికే ఇస్తున్న వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులతో పాటు స్పౌజ్ పేరుతో కొత్త కేటగిరీని ఏర్పాటు చేసాం. ఇప్పటికే పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ పెన్షన్ భార్యకు ఇచ్చేలా ఈ కొత్త కేటగిరీని ఏర్పాటు చేయడం జరిగింది. స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా 89,788 మందికి పింఛన్లు ఇస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై నెలకు రూ.35.91 కోట్ల అదనపు భారం పడుతుంది.

రాష్ట్రంలో ప్రస్తుతం ఆసరా పెన్షన్లు తీసుకుంటున్న లబ్దిదారులు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు వాటి?ని కొనసాగించే అవకాశం ఉండేది కాదు.

దీంతో చనిపోయిన వారి పెన్షన్లను ప్రభుత్వం రద్దు చేసేది. కానీ ఇప్పుడు కుటుంబ సభ్యుల్లో భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోతే దాన్ని ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో భార్యకు వర్తింపచేసేలా స్పౌజ్ పెన్షన్ కేటగిరీనీ ఏర్పాటు చేసాం. కూటమి అధికారం లోకి వచ్చాక పెన్షన్ పెంపు విషయం లో పెను మార్పులు తీసుకొని వచ్చాం. జగన్ రెడ్డి ఏడాది కి 250 చొప్పున పెంచితే మేము అధికారం రాగానే 4000, ఇస్తున్నాం చంద్రబాబు వృద్దులకు పెద్ద కొడుకు లాగ అండగా ఉన్నారని అన్నారు.

# ఓబులాపురం మైన్స్..
## విచారణకు దూరంగా ముగ్గురు న్యాయమూర్తులు

హైదరాబాద్, మే 31,

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ఒకే కేసు విచారణ నుంచి ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం ఈ కోర్టు ఆవిర్భావం నుంచి ఇదే మొదటిసారి. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)కి సంబంధించిన అక్రమ మైనింగ్ కేసులో దోషులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్ల విచారణ నుంచి జస్టిస్ కె. శరత్, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ నగేశ్ భీమపాకలు తమను తాము తప్పించుకున్నారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థలో నీతి, నిష్పాక్షికత, విచారణ పారదర్శకతను నిర్ధారించేందుకు న్యాయమూర్తులు తీసుకునే నిర్ణయాల గురించి మరోసారి చర్చను



రేకెత్తించింది.ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ, దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు, శిక్షను సస్పెండ్ చేయాలని, బెయిలు మంజూరు చేయాలని కోరారు. గాలి జనార్దన్ రెడ్డి తన శిక్షను పూర్తిగా రద్దు చేయాలని కూడా అభ్యర్థించారు. ఈ కేసు రాజకీయ, ఆర్థిక, న్యాయపరమైన దృష్టితో అత్యంత సునిశితమైనది. గాలి జనార్దన్‌రెడ్డి, కర్ణాటకలో బీజేపీకి చెందిన మాజీ మంత్రి, ఈ కేసులో ప్రధాన దోషిగా ఉన్నారు, ఇది ఈ కేసును మరింత గమనార్హంగా చేసింది. అక్రమ మైనింగ్ ఆరోపణలు, సీబీఐ దర్యాప్తు, మరియు దీని రాజకీయ ప్రభావం ఈ కేసును దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చాయి., ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించిన బెయిలు పిటిషన్ల విచారణ తెలంగాణ హైకోర్టులో మూడు వేర్వేరు బెంచ్‌ల ముందుకు వచ్చింది. ఈ రోజు జరిగిన సంఘటనలు ఇలా ఉన్నాయి.జస్టిస్ కె. శరత్: ఉదయం కోర్టు సమావేశమైన వెంటనే, ఈ కేసు జస్టిస్ కె. శరత్ బెంచ్ ముందుకు వచ్చింది. అయితే, జస్టిస్ శరత్ విచారణ చేపట్టకుండా, ఈ కేసును మరో న్యాయమూర్తి బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశించారు.

జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ: అనంతరం, పిటిషన్లు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ బెంచ్ ముందుకు వచ్చాయి. సాయంత్రం 7 గంటల సమయంలో విచారణ ప్రారంభం కాగానే, ఈ న్యాయమూర్తి కూడా విచారణ నుంచి తప్పుకున్నారు, మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచించారు.

జస్టిస్ నగేశ్ భీమపాక: చివరగా, ఈ కేసు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక బెంచ్ ముందుకు వచ్చింది. న్యాయవాదులు ఇద్దరు న్యాయమూర్తులు ఇప్పటికే తప్పుకున్నారని, ఈ కేసును విచారించాలని అభ్యర్థించారు. జస్టిస్ భీమపాక ఫైళ్లను పరిశీలించి, ఈ కేసు ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించినదని గుర్తించి, తాను కూడా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఈ ముగ్గురు న్యాయమూర్తుల తప్పుకోలు కారణంగా, బెయిలు పిటిషన్ల విచారణ మరో వారం వాయిదా పడింది. ఈ సంఘటన తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అరుదైన రికార్డుగా నిలిచింది.న్యాయమూర్తులు ఒక కేసు విచారణ నుంచి తప్పుకోవడం(రెక్యూజల్) న్యాయవ్యవస్థలో అసాధారణం కాదు. వ్యక్తిగత కారణాలు, గతంలో కేసుతో సంబంధం, లేదా నిష్పాక్షికతకు సంబంధించిన ఆందోళనలు వంటి కారణాల వల్ల న్యాయమూర్తులు తప్పుకోవచ్చు. భారత న్యాయవ్యవస్థలో, న్యాయమూర్తులు తమ నిష్పాక్షికతను కాపాడుకోవడానికి, న్యాయప్రక్రియలో విశ్వాసాన్ని నిలబెట్టడానికి ఈ విధానాన్ని అనుసరిస్తారు. అయితే, ఒకే కేసులో, ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం అసాధారణం గమనార్హం.ఈ కేసులో న్యాయమూర్తులు తప్పుకోవడానికి కచ్చితమైన కారణాలు వెల్లడించబడలేదు. సాధారణంగా, న్యాయమూర్తులు కేసులో గతంలో పాల్గొన్నట్లయితే, ఆర్థిక లేదా వ్యక్తిగత సంబంధాలు ఉంటే, లేదా నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంటే తప్పుకుంటారు. ఓబుళాపురం కేసు రాజకీయంగా సునిశితమైనది కావడం, దానిలో ప్రముఖ వ్యక్తులు పాల్గొనడం వల్ల న్యాయమూర్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించినట్లు కనిపిస్తుంది.ఈ కేసులో దోషుల తరపు న్యాయవాదులువాసిరెడ్డి విమల్ వర్మ, నాగముత్తు (గాలి జనార్దన్ రెడ్డి తరపున), పప్పు నాగేశ్వరరావు (బీవీ. శ్రీనివాసరెడ్డి తరపున), సురేశ్ (ఓఎంసీ కంపెనీ తరపున), బి. నళిన్కుమార్ (అలీఖాన్ తరపున), సీబీఐ తరపున శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించేందుకు ఉదయం నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు వేచి ఉన్నారు. అయితే, ముగ్గురు న్యాయమూర్తుల తప్పుకోలు వల్ల విచారణ జరగకపోవడంతో, దోషులు మరో వారం వేచి ఉండాల్సి వచ్చింది.

మే 21న జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు విచారణలో, న్యాయవాదులు ఏడేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో శిక్షను సస్పెండ్ చేసి బెయిలు మంజూరు చేయడం సంప్రదాయమని వాదించారు. దోషులు ఇప్పటికే మూడున్నరేళ్లకు పైగా జైలు శిక్షను అనుభవించారని, అందువల్ల బెయిలు ఇవ్వాలని కోరారు. అయితే, సీబీఐ నుంచి వివరణ అవసరమని జస్టిస్ నర్సింగ్ రావు తీర్పును వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో, తాజా తప్పుకోలు సంఘటన విచారణను మరింత ఆలస్యం చేసింది.ఈ సంఘటన తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం వల్ల న్యాయవ్యవస్థలో పారదర్శకత, నిష్పాక్షికత యొక్క ప్రాముఖ్యత మరోసారి ఉద్ఘాటించబడింది. అయితే, ఈ తప్పుకోలు విచారణలో ఆలస్యానికి దారితీసింది, ఇది దోషులకు, సమాజంలోని ఇతర పక్షాలకు న్యాయం ఆలస్యం కావచ్చనే ఆందోళనను రేకెత్తించింది.ఈ కేసు రాజకీయంగా సునిశితమైనది కావడం వల్ల, న్యాయమూర్తుల తప్పుకోలు బాహ్య ఒత్తిడులు లేదా రాజకీయ ప్రభావం ఉందనే అనుమానాలను కూడా రేకెత్తించవచ్చు. అయితే, న్యాయమూర్తులు తమ నిర్ణయాలను వెల్లడించనందున, ఇవి కేవలం ఊహాగానాలుగా మాత్రమే మిగులుతాయి. భారత న్యాయవ్యవస్థలో న్యాయమూర్తులు తమ నిష్పాక్షికతను కాపాడుకోవడానికి తీసుకునే ఈ చర్యలు, న్యాయప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి కీలకమైనవి.

# రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే...
# మనకు కనిపించని ఆదర్శ నీతి

న్యూఢిల్లీ, మే 31,

రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యకక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ?భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో



భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరపున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రియాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి.మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూం, లడ్ సక్తీ హూం" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.

=================

## సినీ పరిశ్రమ సమస్యల అధ్యాయానికి కమిటీ తెలుగు ఫిలిం ఛాం బర్ కీలకప్రకటన

విశాఖపట్నం

తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్నిరోజులుగా నడుస్తున్న థియేటర్ల బంద్ అంశంపై తెలుగు ఫిలిం ఛాం బర్ కీలకప్రకటన చేసింది. విశాఖ దొండవర్తిలోని తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో అధ్యక్షుడు భరత్భూషణ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో ప్రొడ్యూసర్లు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతోపాటు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో సినీ పరిశ్రమ సంక్షోభానికి కీలకంగా భావిస్తున్న సినిమా టిక్కెట్ల రేట్లు, థియేటర్ల నిర్వహణ, పర్సంటేజీలు, పైరసీ, రెమ్యూనరేషన్లు, తిను బండారాల ధరలు వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. మూడు విభాగాల నుంచి తొమ్మిదేసి మంది తో మొత్తంగా 27 మందితో సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఓ కమిటీని నిర్ణయించాలని సమావేశం తీర్మానించింది. త్వరలోనే కమిటీ సభ్యులను వెల్లడి స్తామని ప్రకటించింది. రాష్ట్రప్రభుత్వం సినీ పరిశ్రమ మధ్య సానుకూల వాతావరణం నెలకొనేలా చూడాలనే అభిప్రా యం సమావేశంలో వ్యక్తమైంది. రాష్ట్రప్రభుత్వం చెబు తున్న సినీ పాలసీపై కూడా కసరత్తు చేయాలని నిర్ణయిం చింది. ఈ మేరకు కొత్త సినిమాల విడుదలకు ఆటంకాలు లేకుండా చూడాలనీ, పెద్ద సినిమాలకు ధరల పెంపునకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయత్నాలు చేయాలనీ, థియేటర్లు యథావిధిగా పనిచేసేలా ఛాంబర్ తరపున ప్రయత్నాలు కొనసాగిస్తామని అధ్యక్షులు భరత్భూషణ్, ప్రధాన కార్యదర్శి దామోదరప్రసాద్ వెల్లడించారు.

సినిమా టికెట్ల ధరలు, థియేటర్ల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, పర్సంటేజీల విధానం వంటి ప్రధాన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చిం చినట్లు సి.కల్యాణ్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయిం చినట్లు ఆయన వెల్లడించారు. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల సంఘాలకు చెందిన సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, ప్రతి సంఘం నుంచి తొమ్మిది మంది చొప్పున మొత్తం 27 మంది సభ్యులతో ఈ కమిటీ ఉ ంటుందని సి.కల్యాణ్ పేర్కొన్నారు. కమిటీలో పాలుపంచుకునే సభ్యుల పేర్లను తొలుత ప్రభుత్వానికి తెలియజేస్తామని, అనంతరం సోమవారం నాడు కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడిస్తా మని ఆయన స్పష్టం చేశారు.

## జూన్ 2న కొత్త పథకాలు, స్కీములు!

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవమైన జూన్ 2న వివిధ పథకాలు స్కీములు ప్రారంభించేందుకు సర్కార్ సిద్ధమైంది. మిషన్ 26 డేస్ పేరిట వరుసగా రాజీవ్ యువవికాసం, గ్రామపాలనా అధికారులకు అపాయింట్మెంట్లు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం వంటివి చేపట్టనుంది. అలాగే పెండింగ్లో ఉన్న రైతుభరోసా నిధులు విడుదల చేయనుంది. భూసమస్యల పరిష్కారం కోసం జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనుంది. వీటిలో దేనికోసం మీరు ఎదురుచూస్తున్నారు.

## క్యూలైన్స్ పరిశీలించిన టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

తిరుమల

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తుల కోసం టీటీడీ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం సరికాదని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు. వేసవి సెలవుల కారణంగా తిరుమలలో అధిక రద్దీ నెలకొనడంతో శిలాతోరణం దగ్గర మొదలవుతున్న దర్శన క్యూలైన్లను ఆయన శనివారం పరిశీలించారు. భక్తులకు పంపిణీ చేస్తున్న అన్న, పానీయాలు గురించి వారితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులందరూ టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అదనపు ఈవో వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న ఓ వ్యక్తి దర్శన క్యూలైన్ లో అన్న ప్రసాదాలు అందలేదని నినాదాలు చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయనను వెంటనే సంప్రదించి ఆరా తీయగా తనకు ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో రద్దీ గురించి అవగాహన లేకపోవడంతో దర్శన సమయం ఆలస్యమవుతున్నదని తాను అసహనంతో నినాదాలు చేసినట్లు ఒప్పుకున్నారు. అయితే క్యూలైన్ లో అన్న ప్రసాదాలు, పాలు అందిస్తున్నది గమనించి తన తప్పును గ్రహించి మానసిక క్షోభకు గురై, పశ్చాత్తాపంతో తన ప్రవర్తనను క్షమించమని కోరినట్లు కూడా ఆ భక్తుడు తెలియజేశాడని చెప్పారు.

టీటీడీ అధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షిస్తూ భక్తులకు అందిస్తున్న సదుపాయాలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. వేసవి సెలవుల నేపథ్యంలో ప్రతిరోజూ ఒక లక్షకు పైగా భక్తులు స్వామివారి దర్శనం కోసం వస్తున్నారని, వారాంతాల్లో ఈ సంఖ్య 1.20 లక్షలు దాటుతోందని చెప్పారు. వీఐపీ బ్రేక్, శ్రీవాణి దర్శనాలను తగ్గించి సాధారణ భక్తులకే దర్శనాల్లో పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతిరోజూ 60శాతానికి పైగా సర్వ దర్శనానికి విచ్చేసే భక్తులే స్వామివారిని దర్శించుకుంటున్నారని చెప్పారు.

సాధారణ రోజులకంటే 10 వేల మంది భక్తులకు అదనంగా దర్శనమయ్యేందుకు టీటీడీ సిబ్బంది రాత్రింబవళ్లు నిద్ర లేకుండా కష్టపడుతున్నారని తెలియజేశారు. క్యూలైన్లలోని భక్తులకు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ, స్నాక్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య విభాగం ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

# తలనొప్పిగా మారుతున్న సిస్టర్స్..

హైదరాబాద్, మే 31,

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వింత పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా పార్టీల్లో చెల్లెళ్ల పోరు నాయకులకు తలనొప్పి తెచ్చి పెడుతోంది. నిన్న మొన్నటి వరకూ వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆయన సొంత చెల్లెలు వైఎస్ షర్మిల రెడ్డి నుంచి తిరుగుబాటు ఎదురైతే ఇప్పుడు తెలంగాణలో టిఆర్ఎస్ భవిష్యత్ నాయకుడు కేటీఆర్‌కు చెల్లెలు కవిత రూపంలో ఇంటిపోరు మొదలైంది. తెలంగాణ ఉద్యమం సమయం లో "జాగృతి " పేరుతో తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీ వన కార్యక్రమాలతో తన వంతు కృషి చేసిన కవిత ప్రస్తుతం పార్టీలో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. తన తండ్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు "డాడీ.. నీకో లేఖ " అంటూ పార్టీలో జరుగుతున్న కొన్ని తప్పులు అని తన భావించిన అంశాలపై లేఖ రాశారు. ముందు అది ఫేక్ అని అందరూ భావించినా ఆ లేఖను తానే రాసినట్టు తర్వాత ఆమె స్పష్టం చేశారు. ఇది పార్టీలో తీవ్ర సంచలనం సృష్టించింది. కవిత లెటర్ పై మొదట్లో సాఫ్ట్ గా స్పందించిన టిఆర్ఎస్ నేతలు తర్వాత స్వరం పెంచారు. కవిత కూడా తానేమి తగ్గనట్టు గా బీఆర్ఎస్ ను బిజెపిలో కలిపేసే కుట్ర జరుగుతుందంటూ మరో బాంబు పేల్చారు. అయితే ఇదంతా పార్టీ నాయకత్వంలో తనకు సరైన స్థానం లభించడం లేదంటూ ఆమె భావించడమే కారణం అని స్పష్టమవుతోంది. తనకు ప్రాధాన్యత తగ్గడంలో అన్న కేటీఆర్ కారణమని ఫీల్ అవడమే రీజన్ అని ఎనలిస్ట్ లు అంటున్నారు. తండ్రి చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత ఆరోపణలు ప్రధానంగా కేటీఆర్ ను ఉద్దేశించినే అనే ప్రచారం రాజకీయ వర్గాల్లో బలంగా కొనసాగుతోంది. ఆమె లిక్కర్ స్కామ్ లో జైలుకు వెళ్లినప్పుడు తనపై లేనిపోనివి చెప్పి తన తండ్రి మనసు విరిచేసారని ఆమె నమ్ముతున్నట్టు కొన్ని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దానికి నిన్న మొన్నటి వరకు ఈ చర్చ బీఆర్ఎస్ లో భవిష్యత్ నాయకత్వ చర్చ కేటీఆర్ లబ హరీష్ రావు అన్నట్టు సాగేది. కానీ ఇప్పుడు సడన్గా అది కేటీఆర్ వర్సెస్ కవితగా మారిపోయింది. ప్రస్తుతం కవిత వెనక్కి రాలేనంతగా పార్టీకి వ్యతిరేకంగా ముందుకు వెళ్లిపోయారు. దానితో త్వరలోనే ఆమె సొంత పార్టీపై ప్రకటన చేయబోతున్నట్టు తెలంగాణలో చాలా బలంగా ప్రచారం జరుగుతోంది. తండ్రి రాజకీయ వారసత్వం తనకే అంటూ బలంగా నమ్ముతున్న కేటీఆర్ కు ఒక విధంగా ఇది ఇబ్బంది తెచ్చిపెట్టి పరిణామమే. జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్ళినప్పుడు " అన్న వదిలిన బాణం " అంటూ పాదయాత్ర చేసిన షర్మిల తర్వాత కాలంలో నిరాదరణకు గురైన అనే అభిప్రాయంలో ఉన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆమెకు ఎలాంటి పదవి, రాజకీయ ప్రాముఖ్యత లభించలేదు. పైపెచ్చు ఆస్తులు విషయంలోనూ అన్నతో గొడవలు ఉన్నాయి. దానితో వైసీపీతో విభేదించి బయటకు వచ్చి ముందు తెలంగాణలో పార్టీ పెట్టారు. అది పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ లో చేరి ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా తన అన్నను ఎన్నికల్లో ఢీ కొట్టారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమికి ఏదో ఒక స్థాయిలో షర్మిల కూడా కారణమని ఒక అభిప్రాయం ఉంది. ఇప్పటికీ ఆమె తన అన్నను క్షమించలేదు సరికదా తన ప్రతి ప్రెస్ మీట్ లోనూ ఏదో ఒక రకంగా తన అన్నపై సెటైర్లు వేస్తూనే ఉన్నారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ లోనే ఇలా అన్నాచెల్లెళ్ల పోరు ఉ ందనుకుంటే.. ఇప్పుడు కేటీఆర్ లబ కవిత రూపంలో తెలంగాణలోనూ కొత్త ఇంటి పోరు మొదలైంది. మరి రానున్న రోజుల్లో ఇది మరెన్ని తిరుగుతుందో చూడాలి.

==============

# ట్రావెల్ జ్యో, బయ్యాకు సంబంధాలు.. ఆరా తీస్తున్న అధికారులు

హైదరాబాద్, మే 31

ప్రముఖ తెలుగు వ్లాగర్, బైక్ రైడర్, యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు చెన్నైలో అరెస్టు చేశారు. సన్నీ యాదవ్ అరెస్టు.. ఒక్కసారిగా అతని స్వగ్రామం నూతనకల్‌లో కలకలం రేపింది. సన్నీ యాదవ్ అరెస్టుపై ఎన్ఐఏ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో బైక్ రైడర్ సన్నీ యాదవ్ ఆచూకీ పై తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా రవీందర్, అనూష దంపతుల కుమారుడు సన్నీ యాదవ్. చిన్నతనం నుంచే బైక్ లను నడపడం సరదా. ఈ సరదాతోనే వ్లాగింగ్ మీద ఆసక్తి పెంచుకున్నాడు. 2016 నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు బైక్ పై రైడింగ్ చేసి వీడియోలను పోస్ట్ చేసేవాడు. 2019లో 21 రోజుల్లోనే బైక్ పై లద్దాఖ్‌కు యాత్ర చేశాడు. ఆ యాత్రతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య ఒక్క సారిగా మూడు లక్షలకు చేరుకుంది. దాంతో.. పూర్తిస్థాయి వ్లాగర్‌గా మారిపోయి 2019లో నేపాల్‌కు వెళ్లి.. తొలి విదేశీ యాత్రను పూర్తి చేశారు. ఇలా అనతికాలంలోనే బాగా ఫేమస్ అయ్యాడు.. అయితే.. ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబర్లు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా బయ్యా సన్నీ యాదవ్‌పై మార్చి 5వ నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అదే సమయంలో కొందరు యూట్యూబర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే సన్నీ యాదవ్ విదేశాల్లో ఉండడంతో పోలీసులు పోలీసులు లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు. దీంతో సన్నీ యాదవ్ దుబాయ్ నుంచి పాకిస్తాన్ కు వెళ్లాడు. ఆ తర్వాత బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో సన్నీ యాదవ్ తల్లిదండ్రులు హైకోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన సమయంలో బైక్ రైడర్, యూట్యూబార్ సన్నీ యాదవ్ పాక్ లోనే ఉన్నాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన నేపథ్యంలో భారత్ పాక్ ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. దేశంలోని కొందరు యూట్యూబర్లు స్పై గా పనిచేస్తూ భారత రహస్యాలన్నింటినీ పాక్ కు చేరవేస్తున్నారని ఎన్ఐఏ అధికారులు అనుమానించారు. దీంతో దేశంలోని కొందరు యూట్యూబర్లపై ఫోకస్ పెట్టారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, మరో 11 మందినీ ఎన్ఐఏ అరెస్టు చేసింది. మరికొందరు యూట్యూబర్లపై నిఘా పెంచింది. పాకిస్తాన్ నుండి సన్నీ యాదవ్ రెండు వారాల క్రితం ఇండియా వచ్చాడు. పాక్ లో పర్యటించిన వీడియోలను తన యూట్యూబ్ ఖాతాలో పోస్టు చేశాడు. సన్నీ యాదవ్ తన పాకిస్థాన్ ట్రిప్‌పైనా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు..ఇదేంది భయ్యా ఇది. ఇదెక్కడ చూడలే. ఓవైపు మనదేశం పాకిస్తాన్.. దాని తీవ్రవాదంతో పోరాడుతుంటే.. నువ్వేమో బైక్ వేసుకుని పాక్‌కు వెళ్లి నీ జీవితాశయం నెవేరిందని తెగ హైప్ ఇస్తున్నావు! ఓవైపు భారత స్త్రీలు తమ సింధూరాలు కోల్పోయి.. క్షోభను అనుభవిస్తుంటే.. నువ్వు పనీర్ రోటీలు తింటూ ఎంజాయ్ చేస్తున్నావు. పాక్ ఉగ్రవాదంతో మనం పోరాడుతుంటే.. వారి దేశంలో సైట్ సీయింగ్ ముఖ్యమైపోయిందా సన్నీ. ఇది ఒకరి ఆవేదన కాదు.. యూట్యూబ్‌లో బయ్యా సన్నీ యాదవ్ పాకిస్తాన్ టూర్ వీడియోల కింద వస్తున్న వందలాది కామెంట్లు. ఇటీవల అతడు తన మోటార్‌బైక్ మీద పాకిస్తాన్ వెళ్లడం పెద్ద ఇష్యూ అయిందిపాక్ వెళ్లి వచ్చిన బైక్ రైడర్ సన్నీ యాదవ్ పై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు ఈనెల 29వ తేదీన చెన్నైలో అరెస్టు చేశారు. పాక్ సందర్శనకు గల కారణాలపై విచారణ జరిపేందుకు ఎన్ఐఏ అధికారులు అతడిని చేసినట్లు తెలిసింది. సన్నీ యాదవ్ అసలు పాకిస్థాన్‌కు ఎందుకు వెళ్లాడు? ఉద్రిక్తతల తరుణంలో శత్రుదేశాన్ని సందర్శించడానికి కారణమేంటి? పాక్ లో ఏయే ప్రాంతాల్లో సన్నీ యాదవ్ సందర్శించాడు..? ఎవరిని కలిశాడు..? ఎందుకు కలిశాడు అనే కోణంలో అతడిని విచారిస్తున్నట్లు సమాచారం.. ఇప్పటికే అరెస్టైన పాక్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కేసులో సన్నీ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.. ఆమెతో సన్నీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా సంస్థలు సన్నీ మొబైల్, కమ్యూనికేషన్ చరిత్రను విశ్లేషిస్తున్నట్లు తెలుస్తోంది..యూట్యూబ్, బైక్ రైడర్ సన్నీ యాదవ్ అరెస్టుపై అతడి తల్లిదండ్రులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 29వ తేదీన చెన్నైలోని తన ఇంటి నుండి ఐదుగురు వ్యక్తులు మఫ్టీలో సన్నీ యాదవ్ ను తీసుకెళ్లారని అతని స్నేహితుడు చెర్రీ చెబుతున్నాడు. సన్నీ యాదవ్ ను దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చెర్రీ చెబుతున్నాడు. ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని అతని తల్లిదండ్రులు కోరుతున్నారు. తమ కొడుకు దేశభక్తి కలిగినవాడని, ఉగ్రవాదులతో ఎలాంటి సంబంధాలు లేవని తండ్రి రవీందర్ వాపోతున్నాడు. కేవలం బైక్ రైడర్ గా మాత్రమే పాక్ ను సందర్శించాడని చెబుతున్నాడు. తన కుమారుడిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారా..? లేక మరెవరైనా ఎత్తుకెళ్లారనే ఆందోళనను వ్యక్తం చేశారు. తన కొడుకు ఆచూకీ చెప్పకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని రవీందర్ చెబుతున్నాడు. హైకోర్టులో హెబియస్ కార్పస్ రిట్ వేస్తామని చెప్పారు.

## పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటన

అనకాపల్లి

హోం మంత్రి అనిత శనివారం నాడు పాయకరావుపేటలో పర్యటించారు. ముందుగా నక్కపల్లి మండలం ఉద్ధండపురం గ్రామంలో ఎన్టీర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. ఉద్ధండపురం గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఫించన్లు పంపిణీ చేసారు. గ్రామస్తుల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. టిడిపి కార్యకర్త ఆవాల నాగేశ్వరరావును పరామర్శించారు. నాగేశ్వరరావు ఇటీవలే ఆపరేషన్ చేయించుకున్నారు. ఉద్ధండపురంలో ఆవాల గోవిందు ఇంటి వద్ద స్వయంగా టీ కాచారు. ఆవాల గోవిందు కుటుంబ సభ్యులకు టీ ఇచ్చారు. రెండో విడత గ్యాస్ సిలిండర్ల పంపిణీని మంత్రి ప్రారంభించారు.

## తిరుమలలో భక్తుల ఆందోళన

తిరుమల

తిరుమలలో శుక్రవారం అర్ధరాత్రి భక్తులు ఆందోళనకు దిగారు. సర్వదర్శనం కోసం వేచి ఉన్న భక్తులు తమకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఒక్కసారిగా నినాదాలు చేశారు.

టీటీడీ చైర్మన్ డౌన్ డౌన్, ఈవో డౌన్ డౌన్" అంటూ క్యూలైన్లలో వేచిఉన్న భక్తులు నిరసన తెలిపారు. దీంతో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి వెంటనే వారికి కావాల్సిన సౌకర్యాలను కల్పించారు. గోవింద నామస్మరణ జరగాల్సిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో టీటీడీ చైర్మన్ డౌన్ డౌన్ అనే నినాదాలు వినిపిస్తున్నాయి. పసిపిల్లలకు పాలు, ఆహారం ఇవ్వాలని భక్తులు దేవుని సన్నిధిలోనే ఆందోళన చేస్తున్నారు.

## భారతి కు వీర జవాన్ స్మారక పురస్కార ప్రధానం స్మారక మెమౌంటో అందజేసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్

మైలవరం, : మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందే భారత్ – అమర్ రహే వీరజవాన్ స్మారక పురస్కార కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అధితులుగా మైలవరం కు చెందిన ప్రముఖ న్యాయవాది పి. సాంబశివరావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరు పట్టణానికి చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ లో నేషనల్ వుమెన్ వింగ్ సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించి సమాజానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, మంచి పేరు ప్రఖ్యాతలు సాధించిన ఎం. భారతి కు ఈ అవార్డు ఫంక్షన్ లో స్థానం దక్కింది. ఈ మేరకు శనివారం ఆమెను పూలమాలలతో, దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, మరియు తెలంగాణ రాష్ట్రాలలో సమాజ సేవలో గుర్తింపు పొందిన సుమారు మరో 60 మందిని గుర్తించి వారికి వందే భారత్ అమర్రహే వీర జవాన్ స్మారక మెమంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం. భారతి మాట్లాడుతూ, సమాజానికి తన వంతు సేవచేయుటకు తాను ఎల్లప్పుడూ ముందుంటాను అని భారతి అన్నారు.

## బురద రోడ్డుపై వరినాట్లు వేసి మహిళల నిరసన

సత్యసాయిశ్రీ సత్యసాయి జిల్లా రొళ్ల మండలం లో బురద రోడ్డుపై వరినాట్లు వేసి మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మల్లిన మడుగు ప్రధాన రహదారిలో గుంతలు పూడ్చకపోవడంతో మహిళలు, గ్రామస్థులు నిరసన తెలి పారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షం పడిన సందర్భంలో రోడ్డులో నీరు నిలిచి నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. విషయమై పలుమార్లు మండల అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, గుంతలు పూడ్చి రోడ్డును బాగు చేయాలని కోరినా అధికారులు ఇటువైపు రావడం లేదని కాలనీవాసులు ఆరోపించారు. తమ గ్రామ ప్రధాన రహదారి, మురికి కాలువల నిర్మాణం సైతం చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చి రవాణాకు అనుగుణంగా మార్చాలని కోరారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కవిత వెనుక మాస్టర్ మైండ్ ఎవరు...

హైదరాబాద్, మే 31

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెనక ఎవరున్నారు? ఆమె సొంత నిర్ణయాలే వెనక ఉండి ఎవరైనా నడిపిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కవిత సోదరుడిపైనే తిరుగుబాటు చేసేంత పరిస్థితి ఎందుకొచ్చిందన్న దానిపై బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు. కవిత వెనక ఏ పార్టీ నేతలు అయినా ఉన్నారా? లేక తమ పార్టీలో ఉన్న నేతలే బ్యాక్ ఉండి ప్రోత్సహిస్తున్నారన్న సందేహం అందరిలోనూ కలుగుతుంది. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ లీడర్ అన్నది అందరికీ దాదాపు రెండేళ్ల క్రితమే క్లారిటీ వచ్చింది. అయితే ఇప్పుడు కవిత బరస్ట్ అవ్వడానికి కారణాలు ఏంటన్న దానిపైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు కూడా కేటీఆర్ కవిత ఇంటికి వెళ్లారు. అక్కడే ఉండి ఈడీ అధికారులతో వాగ్వాదానికి కూడా దిగారు. ఇక కవిత తీహార్ జైలులో ఉన్న సమయంలో అనేక సార్లు ఢిల్లీ వెళ్లి కలసి వచ్చారు. న్యాయవాదులతోనూ బెయిల్ కోసం కేటీఆర్ హస్తినకు బయలుదేరి వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు కూడా కేటీఆర్ అక్కడే ఉండి ఇంటికి తీసుకు వచ్చారు. ఇంత బాగా ఉన్న అన్నా చెల్లెళ్ల అనుబంధానికి గండి ఎక్కడ పడిందన్న దానిపైనే అందరికీ సందేహాలు తలెత్తుతున్నాయి. తీహార్ జైలులో ఉన్నప్పుడే బీజేపీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, దానిని వ్యతిరేకించానని కవిత చెప్పే విషయం కూడా నమ్మశక్యంగా లేదంటున్నారు. కేసీఆర్ ఉద్యమ పార్టీగా పెట్టి తర్వాత దానిని జాతీయ పార్టీగా మార్చింది విలీనం చేయడానికి కాదు గదా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. బీజేపీలో విలీనం చేస్తే కేసీఆర్ కు వచ్చే ప్రయోజనం ఏంటో అర్థం కూడా కావడం లేదు. బీజేపీలో ఒక నాయకుడిగానే మారతారు. మహా అయితే కేంద్రంలో మంత్రిపదవి దక్కుతుంది. రాష్ట్రం వారి చేతుల్లోకి పెట్టడానికి ఏ ప్రాంతీయ పార్టీ నేత అయినా ఎందుకు మొగ్గు చూపుతారన్న అనుమానం అందరిలోనూ కలుగుతుంది. అందులోనూ బీఆర్ఎస్ కు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉంది. ఓటు బ్యాంకు ఉంది. అంతకు మించి కేసీఆర్ అనే శక్తి ఉంది. వీటన్నింటినీ కాదని కమలం పార్టీలో కలిపేయడానికి కేసీఆర్ ఏం రాజకీయ అనుభవం లేని నేత కాదు గదా? అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకడం లేదు. కవిత తాను బయటకు వెళ్లడానికి ఈ సాకు చెబుతున్నారన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో ఏర్పడింది. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఇది కేవలం రాజకీయ పదవుల కోసం కాదని, ఆస్తి విషయాలుకూడా అయి ఉండవచ్చన్న సందేహాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అయితే ఆ విషయం బయటకు చెప్పకుండా ఇలా బీజేపీలో విలీనం చేస్తారని బురద జల్లి బయటకు వెళ్లిపోవడానికి కవిత ఏమైనా ప్లాన్ వేశారా? అన్న అనుమానం అయితే అందరిలోనూ కలుగుతుంది. కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి కవితతో మాట్లాడితే ఇవన్నీ సమసిపోతాయని అంటున్నప్పటికీ కవిత చేసిన వ్యాఖ్యలు మాత్రం అన్నా చెల్లెళ్ల మధ్య గ్యాప్ మాత్రం కంటిన్యూ అవుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

==================

# శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఏ ఎస్పీ అవినాష్ కుమార్.





భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 31: నిర్మల్ జిల్లా భైంసా పట్టణం టౌన్ పరిధిలోని నాయాబాది ఏరియాలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

సరియైన పత్రాలు లేని 64 (54 ద్విచక్ర, 8 త్రిచక్ర మరియు 2 చతుర్ చక్ర) వాహనాలు సీజ్ చేసారు.

::అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి: జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిలా::

భైంసా టౌన్ పరిధిలో గల నాయాబాది ఏరియాలో ఈ రోజు తెల్లవారు జామున జిల్లా ఎస్పి డా. జానకీ షర్మిలా ఆదేశాలతో ఏఎస్పి.అవినాష్ కుమార్. ఆధ్వర్యంలో టౌన్ సీఐ గోపీనాథ్, ముగ్గురు యస్.ఐలు మరియు టీజీఎస్పి.సిబ్బంది మొత్తం కలిపి 60 మంది పోలీస్ సిబ్బందితో సోదాలు చేసి,సరియైన పత్రాలు లేని 64 (54 ద్విచక్ర, 8 త్రిచక్ర మరియు 2 చతుర్ చక్ర) వాహనాలను సీజ్ చేసి అట్టి ఆరేయలి ఉండే ముగ్గురు రౌడీ షీటర్స్, ఇద్దరు అనుమానితుల్ని విచారించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా భైంసా ఏ.యస్.పీ మాట్లాడుతూ భైంసా పట్టణములో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకు పట్టణంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే అద్దెలకు ఇవ్వాలని సూచించారు. భైంసా పట్టణాన్ని నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు రక్షణ కల్పించుటకు జిల్లా పోలీసు యంత్రాంగం పని చేస్తుందని, పట్టణములో ఏలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ వారికి తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యం అని వాటిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల జాగురూకతతో ఉండాలని, తెలియని మెసేజులను లింకులను ఓపెన్ చేయవద్దని, తమ పిల్లల యొక్క మొబైల్ ఫోన్ వినియోగమును తరచుగా పరిశీలిస్తూ ఉండాలని, జిల్లాలో గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం పోలీస్ వారు కృషీ చేస్తున్నారని తెలిపారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# రేపు సంగారెడ్డి లో భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ కాన్ఫరెన్స్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మే 31: సంగారెడ్డి లో ఆదివారం జూన్ 1 న నిర్వహిస్తున్న భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ మొదటి డివిజన్ కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలని ఆ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని ముదిరాజ్ భవనంలో ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ సంగారెడ్డి డివిజన్ మొదటి జాయింట్ డివిజనల్ కాన్ఫరెన్స్ జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ డి. శ్రీహరి హాజరవుతారని తెలిపారు. అట్టహాసంగా సంగారెడ్డి డివిజన్ పరిధిలో ప్రధమంగా నిర్వహిస్తున్న భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ కాన్ఫరెన్స్ కు యూనియన్ కు చెందిన నాయకులు, సభ్యులు, తపాలా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం



చేయాలని వారు కోరారు.

# సూర్యాపేట జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన సుమారు 20 లక్షల విలువ గల115 మొబైల్ ఫోన్ లు రికవరి: సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి)మే 31: సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 115 ఫోన్ లను గుర్తించి రికవరీ చేసి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అధనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డి.ఎస్.పి ప్రసన్నకుమార్ తో కలిసి మొబైల్ ఫోన్లు అందజేశారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనదని దానిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నామని మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నామన్నారు. మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుందని నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టి (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ గారు వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్. జి ఓ వి. ఐ ఎన్( సి ఈ ఐ ఆర్) అప్లికేషన్ నందు నమోదు చేసుకోవాలని మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో అంటారు, సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలని పోలీసులు మనకోసం అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీకి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ పోగానే బ్యాంకింగ్ కు సంబంధించి అన్ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగబుషణ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది మొబైల్ పోగొట్టుకున్న బాధితులు పాల్గొన్నారు.

# జిల్లాలోని సీడ్స్ & ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించిన నిర్మల్ పోలీసులు

**-నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు**

**-నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం**

**చర్యలు తీసుకుంటాం: ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్‌లి**

భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో

నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాలతో జిల్లాలోని అన్ని సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో పోలీసు అధికారులు ఎమ్మార్వో, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.

జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల మాట్లాడుతూ...

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు పెట్టటం జరుగును అని తెలియజేశారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన




పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు లేదా నెంబర్ 8712659599 కు సమాచారం అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అని , కష్టానికి తగిన ప్రతిఫలం పొందాలంటే లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలని సూచించారు.

# లక్షకు లక్ష అంటూ చీటింగ్

హైదరాబాద్, మే 31,

స్టాక్ మార్కెట్లో డబ్బుల పంట పండుతోంది.. లక్ష పెడితే.. కొద్ది రోజుల్లోనే లక్ష వస్తాయి.. లక్షకు లక్ష అని ఓ కంపెనీ ఆశచూపడంతో అమాయకులు నిండా మునిగిపోయారు. నిజమేనని నమ్ముకుని ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని సంపాదించుకున్న సొమ్ము, మరికాస్త అప్పులు చేసి పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు తమకు న్యాయం చేయాలని పోలీసుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మేడ్చల్ జిల్లాజీడిమెట్ల పియస్ పరిదిలోని చింతల్ లో కొద్ది రోజుల కిందట ది పెంగ్విన్ పేరుతో ఓ కంపెనీ ఏర్పాటయింది. తాము స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తామని .. ప్రచారం చేసుకుంది. తమ వద్ద పెట్టుబడి పెడితే లక్ష రూపాయలకు లక్ష లాభం ఇస్తామని చెప్పి 1500మంది కస్టమర్ల వద్ద 150 కోట్లు వసూలుచేశారు. ఇప్పుడు లక్షకు లక్షకాదు కదా..అసలు కూడా ఇవ్వకుండా పరారయ్యారు. మోసపోయామని గ్రహించి జీడిమెట్ల పియస్ కి భాదితులు క్యూ కట్టారు. చింతల్, గణేష్‌నగర్‌లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' అనే పేరుతో కొందరు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. కాస్త హైఫైగా ఏర్పాటు చేసిన సంస్థ గురించి అక్కడి స్థానికుల్లో గొప్పగా ప్రచారం చేయించుకున్నారు. స్టాక్ మార్కెట్లలో కోట్లు సంపాదించారని ప్రచారం చేసుకున్నారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలోనే మంచి రాబడి వస్తుందని అందర్నీ నమ్మించారు. తాము పెట్టిన పెట్టుబడికి కోట్లు సంపాదించామని ఇంకా ఎక్కువ పెట్టుబడి పెడితే ఇంకా ఎక్కువ వస్తుందని..అందుకే జనాల సొమ్ముతో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెప్పారు. మొదట్లో పెట్టుబడులు పెట్టిన వారికి ఆకర్షణీయమైన పథకాలతో తిరిగి డబ్బులు ఇచ్చారు. అలా డబ్బులు పొందిన వారు ప్రచారం చేయడమే కాదు.. మరికొంత సొమ్ము వవేసి అక్కడే జమ చేయడం ప్రారంభించారు. కొద్దిరోజులు పోయాక తమ వద్ద వారి సొమ్ము పేరుకుపోయిందని.. అంతా స్టాక్స్ లో పెడుతున్నామని భారీగా పెరుగుతోందని నమ్మిస్తూ వచ్చారు. అయితే కొద్ది రోజులుగా ఎవరికీ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే వీరి మాయమాటలు నమ్మిన సుమారు 1,500 మంది అమాయకులు తమ కష్టార్జితాన్ని ఈ సంస్థలో పెట్టుబడులుగా పెట్టారు. హఠాత్తుగా ఓ రోజు బోర్డు తిప్పేశారు. మదుపర్లకు నమ్మకం కలిగించేందుకు వారికి బాండ్ల రూపంలో కొన్ని పత్రాలను కూడా సంస్థ నిర్వాహకులు అందజేశారు. అవి ఎందుకు పనికి రావని తేలిపోయింది. బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు వాళ్లెవరు ఇంత ఈజీగా ఎలా మోసం చేశారన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఎర్త్ ఎవరికి..బెర్త్ ఎవరికి... ఆ నలుగురకి చెక్...

హైదరాబాద్, మే 31, (

తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల భర్తీ డైలీ ఎపిసోడ్ అయిపోయింది. రోజుకో ట్విస్ట్..క్లైమాక్స్‌లో ఇంటర్వెల్ రేంజ్‌లో ఏదో ఒక అడ్డంకి వచ్చి పడుతూనే ఉంది. అయితే ఈసారి అన్నింటినీ క్లియర్ చేస్తూ పార్టీ అధిష్టానం ముందుకెళ్తోందట. జూన్ మొదటి వారంలో క్యాబినెట్ విస్తరణ చేయాలని ఫిక్స్ అయినట్లు పార్టీ వర్గాల టాక్. అందుకు అనుగుణంగా పార్టీ కమిటీలను కూడా ఒక్కొక్కటిగా భర్తీ చేస్తోంది. పార్టీ అతి కీలకమైన పీఏసీతో పాటు అడ్వైజరీ, క్రమశిక్షణ కమిటీ, డీలిమిటేషన్ కమిటీ, సంవిధాన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మిగతా వాటికి లైన్ క్లియర్ అయ్యిందనే చర్చ పార్టీలో జోరుగా నడుస్తోంది. కమిటీల నియామకంతో క్యాబినెట్ కూర్పుపై ఇన్ డైరెక్ట్‌గా ఇండికేషన్ ఇచ్చినట్లేననే చర్చ పార్టీలో జరుగుతోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ అయిన పీఏసీలోకి నలుగురు మంత్రులు మినహా అందరికి అవకాశం కల్పించారు. పీఏసీలో క్యాబినెట్ మంత్రులందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మెన్షన్ చేసినా.. నేరుగా ఆ నలుగురు మంత్రుల పేర్లు లేకపోవడం చర్చకు దారితీస్తోంది. ప్రధానంగా పీఏసీలో కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఛాన్స్ దక్కలేదు. వీరిలో కొండా సురేఖకు క్యాబినెట్ నుంచి కచ్చితంగా ఉద్వాసన పలుకుతారనే చర్చ బలంగా నడుస్తోంది. అందుకే ఆమె ప్లేస్‌లో పీఏసీ కమిటీలోకి అదే సామాజికవర్గం మున్నూరు కాపుకు చెందిన ఆది శ్రీనివాస్‌కు కమిటీలో చోటు దక్కిందంటున్నారు. దీని ద్వారా మంత్రివర్గంలో కూడా ఆది శ్రీనివాస్‌కు పక్కా ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది. ఇక మిగతా మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు ఎందుకు ఛాన్స్ రాలేదనే చర్చ జరుగుతోంది. పీఏసీ కమిటీలో ఛాన్స్ దక్కని మిగతా ముగ్గురు మంత్రులకు చెందిన సేమ్ సామాజిక వర్గం నుంచి ఇతర నేతలకు అవకాశం కల్పించడంలో వ్యూహం ఏమైై ఉంటుందనే చర్చ జరుగుతోంది. మంత్రి జూపల్లి సామాజికవర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్ రావుకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సామాజికవర్గానికి చెందిన సుదర్శన్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ్ కుమార్‌కు ఛాన్స్ దక్కింది. ఇలా వీరికి ఛాన్స్ ఇవ్వడంలో మతలబు ఏంటనేది హాట్ టాపిక్‌గా మారింది. ప్రేమ్‌సాగర్ రావు, సుదర్శన్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. జెట్టి కుసుమ్ మాత్రం ఏ సభలో కూడా ప్రాతినిధ్యం లేదు. అయితే మంత్రి తుమ్మల పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనరు కాబట్టి ఆ ప్లేస్‌లో సీనియర్ నేత జెట్టికి అవకాశం ఇచ్చారనే టాక్ ఉంది. పీఏసీలో మంత్రులకు చోటు కల్పించకపోవడం ఒక చర్చ అయితే.. రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియమించడంపై చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న సిరిసిల్ల రాజయ్య, రైతు కమిషన్ మెంబర్‌గా ఉన్న రాములు నాయక్‌కు పీఏసీలో చోటు కల్పించడం చర్చకు దారి తీసింది. రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలను పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం ఏంటన్నది కాంగ్రెస్ నేతలకే అర్థం కావటం లేదట. అయితే పీఏసీ కమిటీ లిస్ట్‌లో ఎవరికి చోటు కల్పించారో.. ఎవరు ఎంపిక చేశారో కూడా పీసీసీ చీఫ్‌తో సహా ఎవరికి తెలియదట. అధిష్టానం డైరెక్టుగా లిస్ట్ ఇచ్చినట్లు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయంలో కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సంపత్ కుమార్, బలరాం నాయక్, రోహిణ్ రెడ్డి, ఫహీం ఖురేషిల పేర్లు దాదాపు ఖరారైనట్లు చర్చ జరుగుతోంది. ఈ కమిటీ విషయంలో స్పష్టత రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ల పోస్టులను భర్తీ చేస్తారట. ఒక్క పీఏసీ కమిటీ నియామకం రకరకాల చర్చలకు దారి తీస్తోంది. క్యాబినెట్ కూర్పు, వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి అదొక ఇండికేషన్ అంటున్నాయి హస్తం పార్టీ వర్గాలు. క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యంలో ..ఛాన్స్ దక్కే లక్కీ పర్సన్ పేర్ల విషయంలో ఒకటి, రెండు రోజుల్లో మరింత స్పష్టత రానుంది.

==============

# అంజనాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పిడుగురాళ్ల,

పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలంలోని అంజనాపురం (తుమ్మలచెరువు చెట్టు) గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొని, పిడుగురాళ్ల మండలంలోని అంజనాపురం (తుమ్మలచెరువు చెట్టు) గ్రామానికి చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల మండల తహసిల్దార్ పి.మధు బాబు, సంబంధిత అధికారులు, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల మండలంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నల్గొండ

మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని సతీష్ అనే వ్యక్తి ఆత్మహత్యయత్నం చేసాడు. సతీష్ పరిస్థితి విషమంగా వుంది. అతడిని బంధువులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# స్వీయ రక్షణ కోసం హిందువులకు ఆయుధాలు : అసోం సర్కార్ నిర్ణయం


న్యూఢిల్లీ, భారత శక్తి ప్రత్యేక ప్రతినిధి, మే 31:అసోంలోని హిమంత బిశ్వశర్మ సారధ్యంలోని అసోం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు గల జిల్లాల్లో మారుమూల, ముప్పు గల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల స్వీయ రక్షణకు వారికి ఆయుధ లైసెన్సులు ఇవ్వాలని సీఎం హిమంత బిశ్వశర్మ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. బంగ్లాదేశ్‌లో ఇటీవల హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్న నేపథ్యంలో అసోం సర్కారు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దుబ్రీ, నాగావ్, మోరిగావ్, బార్పేట, సౌత్ సాల్‌మరా, గోల్‌పరా జిల్లాల వాసులకు ఈ లైసెన్సులు మంజూరు చేస్తారు. అయితే, అర్హులైన వ్యక్తులకు ఆయుధ లైసెన్సులు ఇవ్వాలన్న విషయమై ఆయా జిల్లాల అధికారులు నిర్ణయం తీసుకుంటారని హిమంత బిశ్వ శర్మ తెలిపారు. 'ఇది చాలా ముఖ్యమైన, సున్నితమైన నిర్ణయమని అన్నారు.ఇటీవలి బంగ్లాదేశ్ పరిణామాల (హిందువులను లక్ష్యంగా చేసుకున్న ఘటనలు) నేపథ్యంలో ఈ జిల్లాల్లోని గ్రామాల్లో నివసిస్తున్న భారతీయ స్వదేశీ పౌరుల్లో అభద్రతాభావం నెలకొంది. వారిపై దాడులు చేస్తామంటూ సరిహద్దు ఆవల బంగ్లాదేశ్ నుంచి, సొంత గ్రామాల్లోనూ హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మారుమూల, దుర్భల ప్రాంతాల్లో నివసిస్తున్న వారి కి ఆయుధ లైసెన్సులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది' అని అసోం సీఎం



హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.'చట్ట విరుద్ధ బంగ్లాదేశీయులను గుర్తించి బహిష్కరించే ప్రక్రియ చేపట్టినప్పటి నుంచి భారతీయ స్వదేశీ పౌరులు భయంతో జీవిస్తున్న సందర్భాలు మేం చూశాం. ఈ ప్రాంతాల్లో భారతీయ స్వదేశీ పౌరులు మైనారిటీలుగా జీవిస్తున్నారు.

అందుకే వారికి ఆయుధ లైసెన్సులు ఇవ్వాలని మేం నిర్ణయించాం. ఆయుధాలను కొనుగోలు చేసేందుకు వారికి ప్రభుత్వం సాయం చేయదు. కానీ, ఆయుధాలు కొనుగోలు చేసేందుకు లైసెన్సు మంజూరు చేస్తాం. ఆయుధ లైసెన్సులు ఇవ్వాలని ఈ ప్రాంత వాసుల నుంచి సుదీర్ఘ కాలంగా డిమాండ్ ఉంది' అని ఆయన తెలిపారు.


# సాంస్కృతిక పునరుద్ధరణ దీప శిఖ రాణి అహిల్యాబాయి





భారత శక్తి ప్రత్యేక ప్రతినిధి, మే 31:సాధారణంగా వీరనాని అనగానే మనందరికీ ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి గుర్తుకు వస్తారు. కానీ మన దేశ చరిత్రను చూసుకుంటే తమ రాజ్యాల కోసం వీరోచిత పోరాటాలు చేసిన రాణులు చాలామంది ఉన్నారు. అందులో ఒకరు మహారాణి అహిల్యా బాయి హెూల్కర్. వీరోచిత పోరాటాలతో పాటు ఆదర్శ పరిపాలనను అందించిన స్త్రీ మూర్తి రాణి అహిల్యా బాయి. 18వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్త చరిత్రలో దాదాపు 30 సంవత్సరాలు అత్యంత ప్రశాంతంగా, అత్యంత సాధికారతతో, అత్యంత వైభవంగా రాజ్యపాలన చేసిన రాణి అహిల్యా బాయి 1725వ సంవత్సరం మే 31న మహారాష్ట్రలోని ప్రస్తుత అహ్మద్‌నగర్ జిల్లాలోని చోండి అనే గ్రామంలో జన్మించారు. తండ్రి పేరు మంకోజిరావు శిందే, తల్లి పేరు సుశీలాబాయి శిందే. అహిల్య 8వ ఏట జరిగిన ఒక నాటకీయ పరిణామం ఫలితంగా 1733లో ఖండేరావు హెూల్కర్‌ను వివాహమాడి ప్రఖ్యాత మరాఠా సేనాని మల్హార్ రావు హెూల్కర్ ఇంట కోడలిగా అహిల్య అడుగుపెట్టింది.అహిల్యలోని ప్రతిభను మామగారైన మల్హార్ రావు గుర్తించడమే కాక ఆమెకు రాజ్యపాలనలో, యుద్ధ వ్యూహాలలో తర్ఫీదు ఇచ్చారు. అయితే ప్రశాంతంగా సాగుతున్న అహిల్యాబాయి జీవితంలో భర్త ఖండేరావు 1754లోను, తండ్రి వంటి మామ మల్హార్ రావు 1766లోను, కుమారుడు మలేరావు 1766లోను ఆ తరువాత కుమార్తె ముక్తాబాయి ఇలా ముఖ్యులందరూ అకాలంగా తనువు చాలించారు. ఇలా ఒకదాని వెంట మరొకటిగా కష్టాలు ఆమెను వెన్నాడినా ఈ బాధలను దిగమింగి తన కర్తవ్యాన్ని ధైర్యసాహసాలతో ఎంతో సమర్ధవంతంగా నెరవేర్చింది. తన పాలనను కేవలం రాజ్య విస్తరణకు, శాంతిభద్రలతను కాపాడటానికే పరిమితం చేయలేదు. ప్రజలకు, సమాజానికి, ధర్మానికి ఎనలేని సేవలు అందించింది.అహిల్యాదేవి శకం మహిళాసాధికారకతకు నిలువెత్తు దర్పణంగా నిలుస్తుంది. వరకట్నం, సతీసహగమనం వంటి దురాచారాలను నిషేధించింది. మహిళలకు విద్య, వితంతు మహిళలకు భర్త ఆస్తి పై హక్కు, పునర్వివాహం చేసుకునే అవకాశం, బాల్య వివాహాల పట్ల ఆంక్షలు, సంతానం లేని వితంతువుల ఆస్తుల జప్తు విధానం రద్దు, మహిళా సైనిక దళాల నిర్మాణం ఇలా సాహసోపేత నిర్ణయాలు ఎన్నో తీసుకుంది. అహిల్యాబాయి దేశవిశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనే ఆలోచించేవారు. ఆంగ్లేయుల సామ్రాజ్యవిస్తరణ కాంక్షను ముందే పసిగట్టి వారి నక్కజిత్తులకు మోసపోవద్దని సమకాలీన పాలకులనందరినీ ఆమె హెచ్చరించారు. మొగలాయిలూ నేలమట్టం చేసిన అనేక పవిత్ర దేవాలయాలను తిరిగి నిర్మించారు. ఆ దేవాలయాలు ధార్మికపరంగానే కాదు విదేశీ ముస్లింల విధ్వంసానికి, ముస్లిం వలసపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు ఈనాటికీ ప్రతీకలుగానే నిలుస్తున్నాయి. రామేశ్వరం నుంచి చార్‌ధామ్ వరకు, కాశీ నుంచి ద్వారక వరకు ఆమె ఎన్నో ఆలయాలను నిర్మించి ధార్మిక పునరుద్ధరణ నాయకురాలిగా రాణి అహిల్యాబాయి చరిత్రలో నిలిచిపోతారు.అహిల్యాబాయి పరిపాలనా వ్యవస్థలో అవినీతికి తావు ఉండేది కాదు. న్యాయపాలనకు ప్రతీకగా అందరి పట్ల సమభావంతో రాణి అహిల్య వ్యవహరించేది. ప్రజలకు ఉపాధి కల్పించేందుకు వస్త్ర పరిశ్రమను నెలకొల్పింది. వ్యాపార అవకాశాలను పెంపొందించిది. బిల్లులు, గోండులను వ్యవసాయం వైపు మళ్లించింది. ఛత్రపతి శివాజీ మహారాజ్, శంకరాచార్యులలో ఉన్న విశాల దృష్టి, ఆర్యచాణక్యుని పాలనా, దౌత్యనీతులు, సమర్ధ రామదాసు, సంత్ జ్ఞానేశ్వర్ దివ్యత్వాల మేలుకలయికే రాణి అహిల్యాబాయి. ప్రజా సమస్యల పట్ల సానుభూతి, అవగాహన ఉన్న ఒక కరుణాత్మకమైన నాయకత్వం ఎంత సాధించగలదో అనడానికి అహిల్య ఒక ఉదాహరణ కనుకనే ఆమెను లోకమాత, సాధ్వి, పుణ్యశ్లోక, మాతృశ్రీ వంటి బిరుదులతో ప్రజలు ఆప్యాయంగా, గౌరవంగా పిలిచారు. పాశ్చాత్య చరిత్రకారుల ప్రశంసలు అందుకున్న అహిల్యాబాయి 13 ఆగస్టు 1795న తన 70వ ఏట తనువు చాలించింది. ఆమెను భగవద్గీతలో చెప్పినట్లు కర్మయోగిగా పేర్కొనడం సముచితం. అహిల్య పాలన శాంతి సౌభాగ్యాలకు, సుస్థిరత్వానికి నిలయమై భారతదేశ చరిత్రకు వన్నెచిన్నెలు అద్ది, తరతరాలకు స్ఫూర్తిదాయకమై నిలుస్తుంది.

# బూర్జాల బూదయ్య కాలు వైద్యానికి గాంధీ హాస్పిటల్ వెళ్లడానికి డబ్బు సహాయం అందజేసిన కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే 31: కొద్ది రోజుల క్రితం బూర్జాల బూదయ్య కాలుకు ఇన్ఫెక్షన్ అయ్యింది.కాగా వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ వెళ్లడానికి డబ్బులు లేనందున కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితిని సహాయం అడగడం జరిగింది. అతనికి కామారెడ్డి జిల్లా మాదిగ సేవా సమితి సభ్యులు ఎవరికి తోచినంత వారు పోగుచేసి 2000 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం.



భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, మే 31: మంచిర్యాల కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర-2025 కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మే 31(భారత శక్తి): ఈనెల 21 నుండి జూన్ 21 వరకు"యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో నిర్వహించే అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.నెల రోజుల పాటు "యోగాంధ్ర- 2025"పై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, పీఎం-సూర్యఘర్ పథకం, ఎన్టిఆర్ వైద్యసేవలు, స్వచ్ఛఆంధ్ర, హరితాంధ్ర, హౌసింగ్ తదితర అంశాలపై అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ.. 11వ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరయ్యే లక్ష్యంతో అధికారులు ప్రజలను ప్రోత్సహించాలన్నారు.నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్-2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాపై గ్రామ, మండల, జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, ప్రతి గ్రామంలో యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఆదివారం ఉదయం పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థాగత, పబ్లిక్ ప్రదేశాల్లో జిల్లాలో యోగా క్యాంపెయిన్ లను నిర్వహించాలన్నారు.

ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా

1. మే 30, 2025: ఒంటిమిట్ట దేవాలయ ప్రాంగణంలో, దక్షిణ ద్వారము ఉద్యానవనంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.
2. జూన్ 5, 2025: సిద్దవటం కోట వద్ద
3. జూన్ 12, 2025: శిల్పారామంలో
4. జూన్ 18, 2025: గండికోట కోట/లోయ వద్ద ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రాంత ప్రజలు విస్తృతంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్స్ ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, గ్రామస్థాయిలో యోగాపై నిర్వహిస్తున్న కాంపిటేషన్స్ సీరియస్ గా నిర్వహించాలన్నారు.

ప్రత్యేకించి ఫ్యామిలీ యోగా నిర్వహణలో భాగంగా మూడు కేటగిరీలు కలిసి పాల్గొనేలా చూడాలన్నారు. జూన్ 10వ తేదీ వరకు ఆశక్తి కలిగిన ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.. సచివాలయ సిబ్బంది మీ ఇంటివద్దకే వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. కాగా ఈ రోజు (జూన్ 30వ తేదీ) వరకు మొత్తం 3,06,034 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సంఖ్య ఇంకనూ పెరగాలన్నారు.పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి పూర్తిస్తాయిలోకి తీసుకెళ్లాలని, అందుకు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.స్వచ్ఛఆంధ్ర, హరితాంధ్ర కార్యక్రమంలో భాగంగా.. జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని.. జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అందుకోసం జిల్లా అటవీ శాఖ, అన్నీ మున్సిపాలిటీల కమిషనర్లు, ఎంపిడివోలు, డ్వామా అధికారులు, ఎన్జీవోలు, అనుబంధ శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హాజరతయ్య, డిపివో రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడీలు రాజ్యాలక్ష్మీ, అదిశేషారెడ్డి, కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే 31: ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు తో భూ భారతి చట్టం ప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని, క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పై అవగాహన






కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవీ విరమణ సన్మాన మహోత్సవం




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మే 31: శనివారం కామారెడ్డి జిల్లాలో పని చేస్తున్న నలుగురు అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సన్మాన సభ జరిగింది. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్.భీమ్ కుమార్, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ప్రభాకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జయంత్ రెడ్డి ,దోమకొండ మండల తహసీల్దార్ సంజయ్ రావు గార్ల పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్,బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ,కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ లు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, కింద స్థాయి నుండి ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు జిల్లా అధికారులుగా పదోన్నతి పొంది 30 సంవత్సరాలకు పైగా సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు..అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షించారు... సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, విరమణ పొందిన ఉద్యోగులు సమయం వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు. తర్వాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు.

# ఇవీ కుంగుబాటు లక్షణాలే..

ఎప్పుడో అప్పుడు ఆందోళన, దిగులు పడటం మామూలే. కానీ ఇలాంటి భావనలు వారాల కొద్దీ విడవకుండా వేధిస్తుంటే కుంగుబాటు (డిప్రెషన్) కావొచ్చని అనుమానించాలి. ఇది మానసిక సమస్యే అయినా శరీరం మీదా ప్రభావం చూపుతుంది. గుండె, కిడ్నీలు, నాడులు, రోగనిరోధక వ్యవస్థ.. ఇలా అన్నింటినీ విపరీతంగా ప్రభావితం చేయొచ్చు. ఇవి



వివిధ లక్షణాల రూపంలోనూ కనిపిస్తుంటాయి.

నిద్ర సమస్యలు

మనసు ప్రశాంతంగా ఉండకపోవటం వల్ల కుంగుబాటు బాధితుల్లో చాలామంది రాత్రిపూట సరిగా నిద్ర పట్టక సతమతమవుతుంటారు. అయితే కొందరు మరీ ఎక్కువగా నిద్రపోతుండొచ్చు కూడా.

కండరాలు, కీళ్ల నొప్పులు

దీర్ఘకాలంగా నొప్పులతో బాధపడేవారికి కుంగుబాటు ముప్పు ఎక్కువ. అలాగే కుంగుబాటు మూలంగానూ కండరాలు, కీళ్ల నొప్పులు బయలుదేరొచ్చు. ఎందుకంటే ఇవి రెండూ మెదడులోని ఒకేరకం సమాచార వాహకాలతో ముడిపడి ఉంటాయి. కుంగుబాటు గలవారికి తరచూ నొప్పులు వేధించే ముప్పు మూడు రెట్లు ఎక్కువ. వీరికి వెన్నునొప్పి వచ్చే అవకాశం నాలుగు రెట్లు అధికంగా ఉంటుంది.

తలనొప్పి

తీవ్ర కుంగుబాటు గలవారికి పార్శ్వనొప్పి వచ్చే అవకాశం మూడు రెట్లు ఎక్కువని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే పార్శ్వనొప్పి గలవారికి కుంగుబాటు ముప్పు ఐదు రెట్లు అధికం. డిప్రెషన్ మూలంగా కండరాలు బిగుసుకు పోతుంటాయి. ముఖ్యంగా మెడ, భుజం కండరాలు బిగుసుకోవటం వల్ల తలనొప్పి తలెత్తుతుంది. మెదడులో సెరటోనిన్, డొపమిన్, నార్ఎపినెఫ్రిన్ వంటి నాడీ సమాచార వాహక రసాయనాల మోతాదులు అస్తవ్యస్తం కావటం వల్ల మూడ్ కూడా మారుతుంది. నొప్పి భావన తీవ్రమవుతుంది. ఇదీ తలనొప్పికి దారితీయొచ్చు. ఒత్తిడిని నియంత్రించే హార్మోన్ల మార్పులు.. కుంగుబాటు కారణంగా మారిపోయే జీవనశైలి.. కొన్నిరకాల కుంగుబాటు మందులతోనూ తలనొప్పి రావొచ్చు.

వ్యాయామంతో కళ్లెం

క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం ద్వారా కుంగుబాటు లక్షణాలు తగ్గుముఖం పట్టేలా చూసుకోవచ్చు. వ్యాయామంతో మెదడులో హాయి భావన కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. నొప్పిని సహించే సామర్థ్యమూ పెరుగుతుంది. కుంగుబాటు మూలంగా కొన్నిసార్లు వ్యాయామం చేయటానికి తగినంత ఉత్సాహం ఉండకపోవచ్చు. అయినా గానీ ప్రయత్నించటం మంచిది. ఇది నిస్సత్తువ తగ్గటానికి, నిద్ర బాగా పట్టటానికీ తోడ్పడుతుందని గుర్తుంచుకోవాలి.

ˆయే అవకాశమూ ఉంది.

ఛాతీనొప్పి

గుండె, ఊపిరితిత్తులు, పొట్ట సమస్యల్లో ఛాతీ నొప్పి రావటం చూస్తుంటాం. కొన్నిసార్లు ఇది కుంగుబాటు లక్షణమూ కావొచ్చు. కుంగుబాటుతో గుండె జబ్బు ముప్పూ పెరుగుతుంది. అంతేకాదు.. గుండెపోటు బారినపడ్డవారు కుంగుబాటులోకి జారి పోయే అవకాశమూ ఉంది.

నిస్సత్తువ, అలసట

రాత్రిపూట కంటి నిండా నిద్రపోయినా కూడా అదేపనిగా అలసట, నిస్సత్తువకు గురవుతుంటే తప్పకుండా అనుమానించాల్సిందే. అలసటతో రోజువారీ పనులు చేసుకోవటమూ కష్టమైపోతుంటే కుంగుబాటు కారణం కావొచ్చు. డిప్రెషన్, నిస్సత్తువ రెండూ ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి. ఒకటి తీవ్రమైతే మరోటీ తీవ్రమవుతుంది.

జీర్ణ సమస్యలు

మన మెదడు, జీర్ణకోశ వ్యవస్థలు రెండూ అనుసంధానమై ఉంటాయి. అందుకేనేమో ఒత్తిడికి గురైనప్పుడు, విచారం కలిగినప్పుడు చాలామందికి కడుపునొప్పి, వికారం తలెత్తుతుంటాయి. మరోవైపు కుంగుబాటు మూలంగానూ తిన్నది జీర్ణం కాకపోవటం, వికారం, విరేచనాలు, మలబద్ధకం వంటివి వేధిస్తుంటాయి

ఆకలి తగ్గటం, బరువు పెరగటం

కుంగుబాటు గలవారిలో కొందరిలో ఆకలి తగ్గుతుంది. దీంతో ఏదీ తినాలనిపించదు. ఫలితంగా బరువూ తగ్గుతారు. బలహీనమవుతారు. అయితే కొందరు అదేపనిగా ఏదో ఒకటి నోట్లో వేసుకొని నములుతుంటారు. ఏం తిన్నా ఆకలి తీరదు. అందువల్ల బరువూ పెరుగుతుంది.

# క్షయను పోషించొద్దు

%అసలే క్షయ. ఆపై పోషణ లోపం (మాల్న్యూట్రిషన్). రెండూ కలిస్తే అగ్నికి ఆజ్యం తోడైనట్టే. పోషణ లోపంతో క్షయ ముప్పు, తీవ్రత పెరుగుతాయి. మరో వైపు క్షయ పోషణ లోపానికీ దారితీస్తుంది. దీంతో జబ్బు నయం కావటం ఆలస్యమవుతుంది. మరణాల ముప్పూ పెరుగుతుంది. అంటే ఒకరకంగా మన పోషణ లోపమే క్షయను బలోపేతం చేస్తోందన్న మాట. దీన్ని అరికట్టటం మనందరి విధి. క్షయ నివారణలోనే కాదు.. చికిత్సలోనూ పోషకాహారానికి అత్యంత ప్రాధాన్యముందనే విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదు. వీలైనంత త్వరగా క్షయను పూర్తిగా కట్టడి చేయాలని మనదేశం నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవటానికిది తప్పనిసరి.



ఎందుకొస్తుందో తెలుసు. సమర్థమైన చికిత్సా అందుబాటులో ఉంది. నిర్ధరణ దగ్గరి నుంచి మందుల వరకూ అన్నీ ఉచితమే. అయినా క్షయ నివారణ గానీ అదుపు గానీ ఇప్పటికీ సాధ్యం కావటం లేదు. దీని బారినపడుతున్నవారి సంఖ్య అంతగా తగ్గకపోవటమే దీనికి నిదర్శనం. ఇది ఒకరకంగా మానవ వైఫల్యమే. ప్రపంచవ్యాప్తంగా ఏటా 28 లక్షల మంది క్షయ బారిన పడుతుండగా.. వీరిలో దాదాపు 10 లక్షల మంది మనదేశానికి చెందినవారే! దీని మూలంగా ఏటా 5 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. ఆలస్యంగా జబ్బును గుర్తించటం, జబ్బు నిర్ధరణ అయినా సరిగా మందులు వాడకపోవటం, మొండి రకం క్షయలో మందులు కూడా అంత బాగా పనిచేయకపోవటం వంటి అంశాలెన్నో దీనికి కారణమవుతున్నాయి. వీటికి తోడు పోషణలేమి.. ఇది తినకూడదు, అది తినకూడదనే అపోహలు.. పథ్యాలూ తక్కువేమీ కాదు. క్షయ బాధితులు మంచి పోషకాహారం తింటే మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. త్వరగా తగినంత బరువు పెరుగుతారు. మందులు సమర్థంగా పనిచేస్తాయి. క్షయ కారక బ్యాక్టీరియా చాలా వేగంగా నిర్వీర్యమవుతుంది. అధ్యయనాలూ ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నాయి. మంచి పోషకాహారం తీసుకునేవారికి క్షయ ముప్పు గణనీయంగా తగ్గటమే కాకుండా.. క్షయతో బాధపడేవారిలోనూ తొలి రెండు నెలల్లో బరువు పెరిగితే మరణించే ముప్పు 60 శాతం వరకూ తగ్గుతున్నట్టు తేలటం విశేషం. కాబట్టి క్షయ విషయంలో పోషణలేమి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టటం మంచిది.

ఎంటీ సంబంధం?

శరీరానికి తగినంత పోషణ లభించకపోతే రోగనిరోధక వ్యవస్థ సామర్థ్యం తగ్గుతుంది. హానికారక క్రిములను నిలువరించే యాంటీబాడీలు అంతగా ఉత్పత్తి కావు. టి కణాలతో ముడిపడిన రోగనిరోధకతా క్షీణిస్తుంది. దీంతో చిన్న చిన్న ఇన్ఫెక్షన్లు తగ్గాలన్నా చాలా సమయం పడుతుంది. ఇక క్షయ గురించి చెప్పేదేముంది? మనదేశంలో కొత్తగా క్షయ బారినపడుతున్నవారిలో 55% మంది పోషణలేమి గలవారే కావటం గమనార్హం. నిజానికి క్షయ కారక మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ సోకినా అందరికీ జబ్బు రావాలనేమీ లేదు. మన రోగనిరోధక శక్తి దాన్ని అణచి వేయటానికే ప్రయత్నిస్తుంది. కానీ పోషణలేమి గలవారిలో ఈ రక్షణ కొరవడుతుంది. దీంతో త్వరగా క్షయ వచ్చే ప్రమాదముంది. క్షయ బారినపడ్డవారిలోనూ సమర్థమైన చికిత్స తీసుకుంటున్నా పోషణలేమి పెద్ద ప్రమాదంగా పరిణమిస్తోంది. ఎత్తు, బరువు నిష్పత్తి (బీఎంఐ) తక్కువ గల క్షయ బాధితుల్లో మరణాల శాతం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటోంది. సాధారణంగా మందులు ఆరంభించిన 15 రోజుల్లోనే క్షయ కారక బ్యాక్టీరియా ఇతరులకు వ్యాపించని స్థితికి చేరుకుంటుంది. ఆరు వారాల్లో కళ్లెలోనూ క్రిములు కనిపించవు. కానీ పోషణలేమి గలవారిలో ఇవి ఆలస్యమవుతాయి. కళ్లెలో క్రిములు కనుమరుగు కావటానికీ 10–12 వారాలు పట్టొచ్చు. అంటే వీరి ద్వారా ఎక్కువమందికి క్షయ వ్యాపించే ప్రమాదముందన్నమాట. పిల్లల విషయంలోనూ– పుట్టినప్పుడు 2.5 కిలోల కన్నా తక్కువ బరువు గల పిల్లలకు క్షయ ముప్పు ఎక్కువ. వీరికి బీసీజీ టీకా కూడా అంతగా రక్షణ కల్పించటం లేదు. తక్కువ బరువు గల ఏడాదిలోపు వయసు పిల్లల్లో 22.5% మంది, పెద్దపిల్లల్లో 6–8% మంది క్షయ బారినపడుతున్నారని అంచనా. అమ్మాయిలకు యుక్తవయసులో మంచి పోషకాహారం ఇస్తే పెద్దయ్యాక వారికి పుట్టే పిల్లలూ మంచి బరువుతో పుడతారు.

# పొగాకుతో మధుమేహం

టైప్2 మధుమేహాన్ని బద్ధకం, పిండి పదార్థాలు ఎక్కువగా తినటంతో ముడిపడిందనే భావిస్తుంటాం. పొగాకు, పొగాకు ఉత్పత్తులూ దీనికి దోహదం చేస్తున్నట్టు తాజాగా బయటపడింది. తల్లి కడుపులో ఉండగా పొగాకు ప్రభావానికి గురైనవారికి.. బాల్యంలో లేదా యుక్తవయసులో సిగరెట్లు తాగటం మొదలెట్టిన వారికి పెద్దయ్యాక మధుమేహం వచ్చే అవకాశమున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధుమేహం వచ్చే జన్యు స్వభావం గలవారికి దీని ముప్పు మరింత స్పష్టంగా ఉంటుండటం గమనార్హం. నిజానికి పెద్దవారిలో పొగాకు ప్రభావానికీ మధుమేహానికీ సంబంధం ఉంటున్నట్టు ఇంతకుముందే వెల్లడైంది. సిగరెట్లు తాగేవారికి మధుమేహం ముప్పు 30–40% వరకూ ఎక్కువని తేలింది. అయితే చిన్న వయసులో పొగాకు ప్రభావం గురించి స్పష్టంగా తెలియదు. దీన్ని దృష్టిలో పెట్టుకునే చైనాకు చెందిన షాంఘై జియావో టాంగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు అధ్యయనం నిర్వహించారు. బ్రిటన్ బయోబ్యాంకులో ఉన్న 4.76 లక్షల మంది ఆరోగ్య సమాచారాన్ని సేకరించి.. పుట్టటానికి ముందు పొగాకు ప్రభావాన్ని పరిశీలించారు.

అలాగే బాల్యంలో, యుక్తవయసులో సిగరెట్లు కాల్చటం ఆరంభించినవారి సమాచారాన్నీ విశ్లేషించారు. మధుమేహానికి




కారణమయ్యే జన్యు స్వభావాన్నీ పరిగణనలోకి తీసుకున్నారు. పుట్టకముందు పొగాకు ప్రభావానికి గురైతే టైప్ 2 మధుమేహం వచ్చే అవకాశం 22% ఎక్కువగా ఉంటున్నట్టు గుర్తించారు. పొగతాగే అలవాటు లేనివారితో పోలిస్తే యుక్తవయసులో సిగరెట్లు కాల్చటం మొదలెట్టినవారికి 57% ముప్పు అధికంగా ఉంటున్నట్టూ తేల్చారు. జన్యు స్వభావం కూడా ఉన్నవారిలోనైతే ఇది గణనీయంగా పెరగటం గమనార్హం. జన్యు స్వభావం ఉండి, పుట్టకముందు పొగాకు ప్రభావానికి గురైనవారికి మధుమేహం ముప్పు 330% ఎక్కువగా ఉంటోంది. బాల్యంలో పొగ అలవాటు ఆరంభించినవారికైతే 639%, యుక్తవయసులో మొదలెడితే 427% ముప్పు అధికంగా పొంచి ఉండటం ఆందోళనకరం. అయితే దీన్ని తగ్గించుకునే మార్గం లేకపోలేదని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించినవారిలో మధుమేహం ముప్పు గణనీయంగా తగ్గుతోందనీ వివరిస్తున్నారు.

# ఎముక పటుత్వానికీ మలేరియా మందు

ఏయే ఔషధ మూలకాలు ఎలాంటి జబ్బులను నయం చేస్తాయి? ఇప్పుడున్న మందులను ఇతర జబ్బుల చికిత్సకు వాడుకోవచ్చా? ఇలాంటి విషయాలను శోధించటానికి శాస్త్రవేత్తలు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. ఇప్పుడు వీరికి కృత్రిమ మేధ (ఏఐ) కూడా ఎంతగానో ఉపయోగపడుతోంది. తాజాగా బయటపడ్డ విషయమే దీనికి నిదర్శనం. మలేరియాను నయం చేసే డైహైడ్రోఆర్టెమిసినిన్ (డీహెచ్ఏ) మందు ఎముకలు గుల్లబారటాన్నీ తగ్గించగలదని తేలింది మరి. మన ఎముకలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. కొన్ని కణాలు కొత్త ఎముక ఏర్పడేలా, వృద్ధి చెందేలా చేస్తుంటాయి (ఆస్టియోబ్లాస్ట్స్). మరికొన్ని కణాలేమో ఎముకను విచ్ఛిన్నం చేస్తుంటాయి (ఆస్టియోక్లాస్ట్స్). ఆరోగ్యవంతుల్లో ఈ ప్రక్రియ సమతులంగా కొనసాగుతూ వస్తుంది. కానీ విచ్ఛిన్నం చేసే కణాలు అతిగా పనిచేస్తే ఎముక క్షీణిస్తుంది, గుల్లబారుతుంది. ఈ సమస్యను ఎక్కువగా వయసు మీరినవారిలో గమనిస్తుంటాం.

ఇలాంటివారికి ప్రస్తుతం ప్రధానంగా



ఎముక క్షీణతకు కారణమయ్యే కణాల పనితీరును తగ్గించే మందులతో చికిత్స చేస్తున్నారు. అయితే ఎముకలు గుల్లబారినవారిలో కొత్త ఎముకను పుట్టించే మూలకణాలు కొవ్వును సృష్టించే కణాలుగా మారుతుండటం గమనార్హం. దీన్ని మార్చగలిగితే కొత్త చికిత్సలకు వీలవుతుంది కదా. ఇదే శాస్త్రవేత్తలను ఆలోచింపజేసింది. జబ్బుతో ముడిపడిన జన్యు వ్యక్తీకరణను చిన్న మూలక ఔషధాలతో ఎలా మార్చొచ్చో అనేది అంచనా వేయటానికి డీప్ లెర్నింగ్ ఆల్గారిథమ్ను సృష్టించారు. దీని సాయంతోనే డీహెచ్ఏ సామర్థ్యాన్ని గుర్తించారు. ఎలుకల్లో ఎముక క్షీణించేలా చేసి ఈ మందును ఇచ్చి పరిశీలించారు. ఆరు వారాల్లోనే వీటి తుంటి ఎముకలో ఎముక క్షీణత తగ్గినట్టు, దాదాపుగా మునుపటి స్థితికి చేరుకున్నట్టు గుర్తించారు. డీహెచ్ఏతో కూడిన నానోపార్టికల్స్ను ఇంజెక్షన్ రూపంలో ఇస్తే మరింత సమర్థంగా పనిచేస్తున్నట్టూ కనుగొన్నారు. ఎలాంటి దుష్ప్రభావాలు కనిపించకపోవటం విశేషం.

# మెదడు.. అద్భుత ఫిల్టర్

మన మెదడు అద్భుతమైంది. రణగొణధ్వనులతో కూడిన వాతావరణంలో ఇతరులతో మాట్లాడుతున్నప్పుడూ ఏది ముఖ్యమో, ఏది కాదో నిర్ణయించుకునేలా చేస్తుంది. బ్రౌన్ యూనివర్సిటీకి చెందిన కార్నే ఇన్స్టిట్యూట్ ఫర్ బ్రెయిన్ సైన్స్ పరిశోధకుల అధ్యయనంలో ఇదే విషయం వెల్లడైంది. ఏకాగ్రత కుదరకపోవటమంటే విషయగ్రహణ లేకపోవటం కాదని, నిజానికిది మెదడు సూక్ష్మగ్రాహ్యతకు రుజువని సూచిస్తోంది.

ఏదో హోటల్లో కూర్చుంటాం. ఒకపక్క పాత్రల చప్పుడు, వెయిటర్ల కేకలు. మరోపక్క చుట్టుపక్కల కూర్చున్నవారూ బిగ్గరగా మాట్లాడుకుంటుంటారు. అయినా కూడా మనం ఎదుటివారితో బాగానే మాట్లాడుతుంటాం. వాళ్లు చెప్పేది వింటూనే ఉంటాం, అర్థం చేసుకుంటాం. ఇదెలా సాధ్యం? దేన్ని గ్రహించాలో, దేన్ని వదిలేయాలో ఎలా నిర్ణయించుకుంటాం? దీనికి కారణం గజిబిజి వాతావరణంలోనూ ఏకాగ్రతగా ఉంచే మెదడు యంత్రాంగమేనని పరిశోధకులు గుర్తించారు. దీని మూలంగానే మనం అవసరమైన విషయాన్ని గ్రహించటాన్ని, అవసరంలేని అంశాలను వదిలేయటాన్ని వేరు చేయగలుగుతున్నామని



నిరూపించారు. అవసరాలకు అనుగుణంగా మారగలిగే ఇలాంటి విషయగ్రహణ సామర్థ్యాలను, అలాగే వీటికి గల పరిమితులను అర్థం చేసుకోవటానికి తాజా అధ్యయన ఫలితాలు ఉపయోగపడగలవని భావిస్తున్నారు. ఏకాగ్రతను దెబ్బతీసే ఏడీహెచ్డీ వంటి కొన్ని రకాల సమస్యల్లో వీటి ప్రభావాలను గుర్తించటానికి కూడా దోహదం చేయగలవని ఆశిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy